Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Thursday, 27-5-43 No. 47

డస్సెల్‌డార్ఫు పై గొప్ప మిత్రవిమానదాడి

మే 26:—

బ్రిటిషు ప్రకటన:—"జర్మనీలో యుద్ధపరిశ్రమలకు నిలయమును డస్సెల్‌డార్ఫు పైన బ్రిటనునుండి పోయిన బ్రిటిషు విమానములు నిన్నరాత్రి అతితీవ్రముగా దాడి గావించినవచ్చినవి.

దన్యుపు ఆకారము గల 4 వేల పౌండ్ల బరువుగల బాంబులను సమయమునకైదు చొప్పున లెక్క తప్పకుండ ఆ పట్టణముపై పడవేసెను. ఇవికాక చీకికిమాటికి 8 వేల టన్నుల బరువుగల బాంబులు కూడ ప్రయోగించెను. ఇవి చాలక కొన్ని వేల చిన్నబాంబులను కూడ గ్రుమ్మరించెను.

డార్ట్మండు నూనకు ఆదివారం దాడి పోయినరీతిగా నిన్న డస్సెల్‌డార్ఫుపైకి 500 కన్న ఇంకను ఎక్కువ బ్రిటిషువిమానములే దాడిపడలేదు. ఆదివారంనాడు నిర్మలముగా నున్నట్లు ఆకాశము నిన్న నిర్మలముగా లేకుండెను. మేఘావృతమై యుండెను. అందువల శత్రులక్ష్యముల కెంత నష్టము కలిగినదో పరిశీలించుటకు అవకాశ మేర్పడ లేదు. ఎస్సెన్ క్రుప్పులలో ఫ్యాక్టరీలపైన బ్రిటిషు వైమానికులు మబ్బులోజులోనే జయప్రదముగా దాడిగావించి శత్రువుకు అపారనష్టము కలుగజేసిరి. డస్సెల్‌డార్ఫులో అంతకన్న శత్రువుకు ఎక్కువ నష్టమే కలిగియుండును.

వాతావరణస్థితి

కటికచీకటిలో బాంబులు ప్రయోగించుటలో బ్రిటిషు వైమానికులు యుద్ధారంభమునుండి అలవాటు పడిమంచి ప్రావీణ్యము గణించిరి. వాతావరణము సరిగా లేకపోవుటవల్ల బ్రిటిషు వైమానికుల కొక నష్టము ఒకమేలు కూడ కలిగినది. క్రిందనుండి జర్మనులు వేయు చర్చిలైటు కాంతులలో కనబడకుండ మబ్బుల మరునన దాగికొనుటకు వీలయ్యెను. రెండుసార్లు భయంకరమగు ప్రేలుడుధ్వనులు చెవుడు పరచునట్లుగా వినిపించెను. డస్సెల్‌డార్ఫు పట్టణములోని యుద్ధ పరిశ్రమలు కోలుకొనలేనిరీతిగా పాడయ్యెననుటకు సందేహము లేదు. 27 బ్రిటిషు బాంబరు విమానములు తిరిగిరాలేదు. రెండు జర్మను ఫైటరు విమానములు కూల్చబడెను."

జర్మను విమానదళాధికారి మరణం

జర్మను విమాన దళాధిపతులలో నొకరగు హాఫ్‌మెక్‌వాన్ వాల్డావుగారు మరణించినట్లు జర్మను రేడియో ప్రకటించినది.

మిత్ర విమానసమ్మేళనం

జర్మనీపైకి పోయిన మిత్రమండలి బాంబరు విమానములలో 287 బ్రిటిషు విమానములను, 28 అమెరికను విమానములను ఏప్రిలు నెలలో నష్టమయ్యెనని బ్రిటిషు విమానదళ శాఖామాత్యులను సింహళేశుగా తెరిగించిరి. ఈ సంవత్సర మింతవరకు జర్మనీలో 699 మిత్రమండలి బాంబరు విమానములు నష్టమయ్యెను.

జర్మను పరిశ్రమలస్థలము మార్పు

విమానదాడులకు భయపడి జర్మనులు తమ పరిశ్రమలను జర్మనీనుండి ఆక్రమిత దేశములకు తొలగించిరి. ఆస్ట్రియాలో వియన్నాకు కొన్ని ఫ్యాక్టరీలు పోయినవి. ఫైటరు విమానములను నిర్మించు ఫ్యాక్టరీలు యుగోస్లేవియా చేరుకొన్నవి.

సిసిలీకి బలమైన దెబ్బ

లండను, మే 26:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతము:—

"నిన్న పగటిపూట ట్యూనీసియానుండి నాలుగువందల మిత్రవిమానములు బయలుదేరి ఇటలీ పదమిపమునున్న ఇటాలియను దీవులు సిసిలీ సార్డీనియా పాంటిలేరియాల మీద కెగిరి, బాంబుల వృష్టిచేత అపరిమితమగు విధ్వంసమొనరించి తిరిగివచ్చెను. మధ్యధరాప్రాంతమున ఎన్నడును ఇంత ఘోరమైన విమానదాడులు జరిగియుండలేదు. మిత్రవిమానములు మూడుదీవులపైనను ఒకేరోజున బాంబులు వేయుట, చాలా ఘనమైన కార్యము. నిన్న మిత్రవిమానబలము ఒక్కొక్క దీవిపైన తన పూర్తిబలమును కేంద్రీకరించి తర్వాత మరియొక దీవికి పోసాగెను. గస్తీ తిరుగుచున్న ఇటాలియను ఫైటరు విమానములను వారి విమాన విధ్వంసక ఫిరంగులు మొదట కొంత అడ్డగించెను. కాని తర్వాత వాటిదూపు అణగిపోయెను.

ఇటాలియనులకు అపరిమిత నష్టము

ఈదీవులలో ఇటాలియనులకుగల యుద్ధ పరిశ్రమలకు బాంబుఘాతము లగల్ల కెప్పరాని నష్టము సంప్రాప్తమైనది."

సిసిలీవంతు

మిత్రమండలి ప్రకటన:—

"మొన్న సార్డీనియాపంతు నిన్న సిసిలీవంతు నిన్న బాంబు పరంపరలలో అత్యధికభాగము సిసిలీయే ఆకర్షించెను."

వెస్సినా నౌకాశ్రయ విధ్వంసము

అందులో ముఖ్యముగా సిసిలీ ఈశాన్య అగ్రమున మెస్సినా నౌకాశ్రయము మిత్రవైమానికుల ప్రత్యేక ఆగ్రహమునకు గురియయ్యెను. మరల ఆనౌకాశ్రయ మెందుకైనను పనికివచ్చునా అను సందేహము కలుగుచున్నది. నౌకాశ్రయములో పలుచోట్ల ఉత్పన్నమైన ఘోరసహితమగు జ్వాలలు, పరి ముగించుకొని తిరిగి వచ్చు అమెరికను వైమానికులకు కొన్ని మైళ్ల దూరమువరకు కనుపించెను. మెస్సినా పైకి వచ్చిన అమెరికను విమానము లౌకాశదుర్గములు. రేవు రైలుప్రదేశము విద్యుత్కేంద్రము కూడ పాడైనవి.

సిసిలీలో బాంబుల సన్మానము పొందిన ఇతరస్థలములు పోర్టో ఎంపిడాకిల్, లికటా స్కూక్‌సోమిలోలు. పోర్టో ఎంపిడాకిల్ రేవు సిసిలీ ఆగ్నేయకోస్తాలోనున్నది. ఈ రేవులో మంటలు 25 మైళ్ల దూరమునకు గోచరమయ్యెను.

లికటా స్కూక్‌సోరేవులును బాగా దెబ్బతిన్నవి. స్కూక్‌సోలో ఒకశత్రువానకు మంటలంటుకొనెను. విద్యుత్కేంద్రము భీకర శబ్దముతో ప్రేలిపోయినది. విమానాశ్రయమునకుకూడ నష్టము కలిగినది. ట్రపానీదగ్గరలోని విమానాశ్రయములో విమానములు నుంచుచోటు తగులబడెను. ఈస్థలములపై దాడి గావించినది, లైట్నింగు ఫైటరు విమానములు సహాయముగల మిచ్చెల్ బాంబరులు.

సిసిలీ ఉత్తరపుఅగ్రమున గల బొలోడీఫాల్కా విమానాశ్రయములో చేరియున్న శత్రువిమానములు విడుగకుండపడు బాంబులవల్ల ఆపదపాలయ్యెను. సిసిలీలో నిన్న అమెరికను వైమానికులకు తనకే విస్మయముగొలిపెనని అమెరికను ఆకాశదుర్గవిమానదళాధిపతి చెప్పెను. బాంబులువేసి తిరిగివచ్చునపు డెదురైన శత్రువిమానములు చాలా పట్టుతో పోరెను. కాని అతిశీఘ్రముగానే వాటిలో నొమ్మిది తేలగూలినవి." మెస్సీనాపై 175 టన్నుల బాంబులు పడినట్లు ప్రకటన తెలుపుచున్నది.

సార్డీనియా

సార్డీనియాలో ఓల్బియారేవుకు రేవులలోనున్న నావలకు బాంబు ఉపద్రవము తప్పలేదు.

పాంటిలేరియా

పాంటిలేరియాలో నౌకాశ్రయము పైనికావాసములు కొంత నేపటివరకు అగ్నిజ్వాలలలో లోపించెను.

గ్రీసు

ఇటలీ ప్రక్క దేశమగు గ్రీసుకుకూడ మిత్రవిమానములు సులభముగా చేరగలుగుచున్నవి. నిన్న గ్రీసు పడమటి కోస్తాలో జర్మను జలవిమానముల వాసస్థానమగు ప్రేవెజా పై దాడిగావించి 4 జల విమానములను చెడగొట్టినవి.

జిన్నాగారిని చూడ గాంధి కోరిక

వీలులేదని ఇండియాప్రభుత్వనిర్ణయం

'రాజకీయములగూర్చి ఉత్తర ప్రత్యుత్తరములుజరుప సౌకర్యము లివ్వబడవు'

న్యూ ఢిల్లీ, మే 26:—

ఇండియా ప్రభుత్వమువారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

జిన్నాను కలిసికొను ఉద్దేశ్యమును తెలిబుచ్చు నొక చిన్నలేఖను తనవుండి జిన్నాకు పంపవలెనని గాంధిగారు ఇండియాప్రభుత్వమును కోరిరి. కాని, గాంధిగారితో ఉత్తర ప్రత్యుత్తరములు, సంభాషణలు జరుపునిమయమై ఇండియాప్రభుత్వమువా రింతవరకు అవలంబించుచున్న పద్ధతి ననుసరించి ఈ ఉత్తరమునపంప వీలులేదని ప్రభుత్వమువారు నిర్ణయించి, ఈ నిర్ణయమును గాంధి జిన్నాలకు తెలిపిరి.

వ్యాయవిరుద్ధమైన సమష్టి సత్యాగ్రహోద్యమమును ప్రోత్సహించినందులకు గానుడిటెయిను చేయబడిన ఒక వ్యక్తితో రాజకీయసంబంధమగు ఉత్తరప్రత్యుత్తరములుగాని, సంభాషణలుగాని జరుపు సౌకర్యములు సంకీర్ణ ప్రభుత్వమువారు సిద్ధముగా లేరు. ఇట్టి ఉద్యమముతో తనకు సంబంధము లేదని గాంధిగారు చెప్పియుండలేదు. ఇందువల్ల అత్యంతవిషమ సమయమున భారతదేశ యుద్ధప్రయత్నమున కాయన అంతరాయము కలిగించినవాడయ్యెను. ప్రజాహితవ్యవహారములలో తన్ను మరల పాల్గొనవచ్చునో ఉపద్రవమేమియు కలుగదని ఇండియా ప్రభుత్వమువారికి సంతృప్తి కలిగించు బాధ్యత గాంధిగారిపై నున్నది. ఆయన యిట్లు చేయువరకు ఆయనకు కలిగిన ప్రతిబంధకము లన్నియు, ఆయన బుద్ధిపూర్వకముగా తెచ్చిపెట్టుకొన్నవేగాని, అన్యము కాదు.

బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ చర్యను ఆమోదించగలరు

లండను, మే 26:—

రాయిటరు రాజకీయ విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

గాంధిలేఖను జిన్నాకు పంప ఇండియా ప్రభుత్వము వారు నిరాకరించిన విషయమై లండను నందలి అధికారుల అభిప్రాయము స్పష్టముగా తెలియవచ్చుచున్నది. ఇండియా ప్రభుత్వమువారి నిర్ణయము బ్రిటిషు ప్రభుత్వమువారి సంపూర్ణామోదము పొందుననియే వారి యభిప్రాయము. భారతదేశ భద్రత, జయప్రదముగా యుద్ధము కొనసాగించుట అత్యంత ప్రాముఖ్యము వహించునవగుటచే, గాంధిగారును, డిటెన్షనులోనున్న యితర కాంగ్రెసు నాయకులును సహాయ నిరాకరణ తత్త్వమునకును, యుద్ధ ప్రతికూలోద్యమమునకును కట్టుబడియుండువరకు, యుద్ధసమయమున వారిని రాజకీయ చర్చలలోను, రాయబారములలోను పాల్గొనని చ్చు నుద్దేశ్యములేదని అధికారరీత్యా సూచింపబడుచున్నది. ఇండి

(2 పేజి చూడుడు)

జిన్నా చెప్పినదేమి— జరిగిన దేమి!

గతమాసం ఢిల్లీలో జరిగిన ముస్లిమ్ లీగు సమావేశములో నగ్నశిరోపన్యాసమొసంగుచు జిన్నాగారు పయోగించిన మాటలు ఈ లేఖ సందర్భమున ఉల్లేఖింపబడినవి.

జిన్నాగారిట్లు చెప్పియుండిరి:—

పాకిస్థాను ప్రాతిపదికపై యిప్పటికైనను గాంధిగారు నిజముగా ముస్లిమ్‌లీగుతో రాజీ పడగోరుచో అందుకు నాకంటె యెక్కువ సంతోషించువారుండరు. ఆయన యిట్టి నిర్ధారణచేసికొను రోజు హిందువులకును మహమ్మదీయులకును పర్వదినముగా నుండును. గాంధిగారు సరాసరి నాకు వ్రాయుట కేమి ప్రతిబంధకములు కలవు? రాజప్రతినిధి కాయన ఉత్తరములు వ్రాయుచున్నాడు. సరాసరి ఆయన నాకెందుకు వ్రాయడు? ఇట్లు చేయుచో ఆయన నాటంక పెట్టగలవా రెవ్వరు? రాజప్రతినిధివద్దకు రాయబారము పెట్టుటవల్లను ఆయనతో ఉత్తరప్రత్యుత్తరములు గావించుటవల్లను ప్రయోజన మేమి? ఈసమయమున గాంధిగారిని అడ్డుపెట్టువా రెవ్వరు? ఈ ప్రభుత్వము బలీయమైనదే యైనను, ఇట్టి ఉత్తరమును ఆయన పంపుచో, దానిని ఆపుటకు వారు సాహసింతురని నేను నమ్మజాలను. ప్రభుత్వమువారట్టి పనిచేయుచో చాల ఉపద్రవము కలగును. కాని గాంధి వైఖరిగాని, కాంగ్రెస్ వైఖరి గాని, హిందూనాయకుల వైఖరిగాని మారినట్లు సూచన లేమియు కనబడుట లేదు.

సింహళమునకు కొత్త రాజ్యాంగవిధానం

స్వదేశవ్యవహారములందు సంపూర్ణ స్వపరిపాలనం

బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

లండను, మే 26:—

నేడు బ్రిటిషుప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

యుద్ధానంతరం సింహళద్వీపమునకు సంపూర్ణబాధ్యతాయుత ప్రభుత్వము నొసంగుటకు బ్రిటిషు ప్రభుత్వము వాగ్దానం చేయుచున్నది. విదేశాంగ వ్యవహారాధికారమున్నూ, సైనిక శాఖాధికారమున్నూ బ్రిటిషువారి వశముండే యుండును. బ్రిటిషువారి ఆజ్ఞానుసారం గా ఆరెండు వ్యవహారశాఖలలోను సింహళం గవర్నరు ఉత్తరువులను జారీచేసి అమలుజరుపుటకు అధికారం కలిగియుండును. బ్రిటిషు ప్రభుత్వంవారి అనుమతిని పొంది గవర్నరు ఆ వ్యవహారశాఖలలో ఏవైన ఉత్తరువులను అమలుపరచగలడు. ప్రభుత్వాయత్త వ్యవహారశాఖలు చాలా తగ్గింపబడును. (1) సింహళంలో ఉన్న బ్రిటిషువారులకు సంబంధించిన వ్యవహారాలలోను, బ్రిటిషు సామ్రాజ్యంలో చేరిన రాజ్యాలతో జరిగెడి నౌకావ్యాపారమువిషయములోను (2) ఏ సంఘమువారికైనను ఆక్రమము చేయునట్టిగాని లేదా పీడించునట్టిగాని చట్టముల విషయములను (3) ద్రవ్య చలామణికి సంబంధించిన చిత్తుచట్టముల విషయములోను బ్రిటిషు గవర్నమెంటువారి అధికారమే సాగుచుండును. బ్రిటిషు గవర్నమెంటువారి అనుమతితో వ్రాసికోబడియుండిన వర్తకపు ఒడంబడికల కనుకూలంగా ఉండే చట్టములకు గవర్నరు అనుమతి యివ్వవచ్చును. సింహళ ద్వీపముయొక్క వర్తక వ్యాపారం ఇతర దేశాలతో సాగుటకు వర్తకపు ఒడంబడికలు ఉండాలి. ఈ వర్తకపు ఒడంబడికలను తయారుచేయుటలో బ్రిటిషు గవర్నమెంటు తోడ్పడుచుండగలదు.

ఈ పద్ధతుల ననుసరించి నూత్నరాజ్యాంగ విధానమును తయారు చెయ్యాలి. అందుకొరకై అనేక విషయాలను వివరంగా విమర్శించి నిర్ధారణగా నిర్వచించాలి. ప్రస్తుతం యుద్ధవ్యవహారంలో నిమగ్నమై యున్న బ్రిటిషు ప్రభుత్వం, ఈ పని చూడలేదు. యుద్ధవిజయం చేకూరిన పిమ్మట యీ పని యాపత్తు చూడడానికి బ్రిటిషు గవర్నమెంటుకు వ్యవధియుండును. కాని, యీలోగా సింహళం మంత్రులు యీ విషయమునను గూర్చి కొంత పరిశీలన చేసి ఒక నూత్నరాజ్యాంగ సంస్కరణ ప్రణాళికను తయారుచేయవలెను. యుద్ధానంతరం యీ విధానమును బ్రిటిషు గవర్నమెంటు పరిశీలిస్తారు. వారికి ఆ సంస్కరణ ప్రణాళిక తృప్తిగా ఉంటేనే ఆమోదిస్తారు. సింహళంలోని స్టేటుకవున్సిలు సభ్యులలో ముప్పాతికవంతు మంది ఆమోదిస్తేనే ఆ ప్రణాళిక అంగీకరింపబడగలదు.

యుద్ధవిజయమునకు సింహళద్వీపము చేయుచున్న సహాయమును బ్రిటిషుగవర్నమెంటు చాలా ప్రశంసిస్తున్నారు.

స్టాన్లీగారి వక్రటన

నేడు కామన్సుసభలో బ్రిటిషు కాలనీల కార్యదర్శియగు బనిబరయస్టాన్లీగారు ఈ క్రిందిరీతిగా ప్రకటనచేసిరి.

1941 సంలోలో సింహళ ప్రజలకు వాగ్దానము చేయబడెను. ఆ వాగ్దానము యొక్క అర్థమును నిర్ధారణగా చెప్పవలసియున్నాము. యుద్ధానంతరం సింహళద్వీపానికి సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వం యివ్వబడును.

కాని సింహళంలోని బ్రిటిషు పౌరుల క్షేమలాభముల విషయములోను, మతవివాద వ్యవహారములలోను, జాతిభేద వివాద వ్యవహారములలోను, ద్రవ్య చలామణి విషయంలోను, నౌకల వ్యాపార విషయములలోను గవర్నరుకు ప్రత్యేకాధికారములు స్వతంత్రంగా ఇవ్వబడును.

ఈలోగా సింహళప్రజలే నూత్నసంస్కరణాలనుగూర్చి తమ యభిప్రాయములను క్రోడీకరించి యుంచవలెను. యుద్ధానంతరం మనము ఆ విషయములను చర్చింపవచ్చును.

చైనాయుద్ధం

చుంకింగు వంకకు శత్రుపురోగమనం

లండను, మే 26:—

ఇచాంగుప్రదేశముమీదుగా జపానుసేనలు చైనా ముఖ్యపట్టణమగు చుంకింగుకు పోజూచుచున్నవి. ఇచాంగుప్రదేశమున చాంగ్యాంగు శత్రువశమైనట్లు చైనీయులు నిక ప్రకటన ఒప్పుకొన్నది.

3 జపానుసేనలు

ఆ ప్రకటనలో ఈ క్రింది విశేషములు కలవు:—

"ఇచాంగు ప్రదేశమున ఉత్తరమున ఒక శత్రుసేన విమానదళముల తోడ్పాటుతో యాంగ్జీనదిని ఇచాంగునద్ద దాటి టాపోవు పర్వతప్రాంతముమీదుగా పడమరకు పోసాగెను.

ఇంకను కొంచెము దక్షిణమున ఒక శత్రుసేన పడమటిదిక్కుగా షిన్‌నది ఒడ్డుమీదుగా పోయి చాంగ్యాంగును స్వాధీనపరచుకొనెను.

చికియాంగువద్ద శత్రుసంరంభం

ఇంకను కొంచెము దక్షిణమున చికియాంగువద్ద మరొక శత్రుసేన యాంగ్జీనదిని దాటి పడమటిదిక్కుగానే క్యులింగుకు పర్వతములపండ పోయి యుయాంగాన్వ్యకు వాయవ్యమున ఒక స్థలమును చేరుకొన్నది."

శత్రుసేనల పురోగమనం

పైవిధముగా ఇచాంగు ప్రదేశమునుండి 3 శత్రుసేనలు పశ్చిమముగా చైనా ముఖ్యపట్టణమైన చుంకింగువంకకు దారితీసినవి.

చైనీయుల ఎదురెత్తు

చుంకింగు, మే 27:—

యాంగ్జీ దక్షిణతీరము మీదగా త్రోసివచ్చు శత్రుసేనను ఆకర్షించుటకుగాను చైనాసేనలు యాంగ్జీ ఉత్తర తీరమున ఇచాంగు టాంగ్యాంగుల వైపుగా తిరుగుదాడి ప్రారంభించినవనియు టాంగ్యాంగు సమీపమున ముఖ్యస్థలములను పట్టుకొనినవనియు చైనీయుల ప్రకటనలో కలదు.

చాంగ్యాంగుకు రెండువైపుల పోరాటము జరుగుచున్నది. ఇంకను దక్షిణమున ఇటూనుండి పడమరగా శత్రువు జనుటకు త్రోసివేయబడెను.

యూనాను రంగం

చైనా మధ్యభాగమున యాంగ్జీప్రాంతమున నీరీతిగా నుండగా బర్మా సరిహద్దువద్దను న్న చైనా వైరుతి భాగములో యూనాను రాష్ట్రములో, ఇంతఘోరముగా కాకపోయినను, పోరాటము సాగుచునే యున్నది. యాంగ్జీప్రాంతంలోవలెకాక ఇక్కడ పారిపోవుచున్నది. జపానుసేన వెంబడించుచున్నది, చైనాసేన, లాషియోకు 200 మైళ్ళ వుత్తరమున చైనాసేన బర్మా—చైనారోడును కుత్తరమునకల కుటుంగువియేను పట్టుకొనుటచేత టింగుచెనుకు సమీపమున శత్రుసేన పారిపోక తప్పలేదు.

బిర్మాను వంచించు రాష్ట్రములపై జపాను దృష్టి

న్యూయార్కు, మే 26:—

న్యూయార్కు టైమ్సు అను అమెరికను పత్రిక యీ క్రింది విధముగా వ్రాసెను:—

"ఆర్థికముగా దెబ్బకొట్టి చైనాను లొంగదీయవలెనని జపాను పనిబూనినది. చైనాలో బిర్మాపు సానుకూలముగల హోనాను హుపే జెక్వాంగ్ రాష్ట్రములను పట్టుకొనుటకు విశేషయత్నము చేయుచున్నది. ఏ మూలనుగానైనను చైనాకు సరాసరి అధికముగా సహాయము పంపు మార్గమును మిత్రమండలి యోచన చేయవలెను. ఏమాత్రమును ఆలస్యము చేయరాదు."

అట్టూయుద్ధం

చికగాఫ్ లోయలో శత్రువేన నాశనము

వాషింగటను, మే 26:—

అమెరికను ప్రకటన:—

"అట్టూదీవిలో జపానుసేనలు నిలిచియున్న స్థలములు మూడు. వాటిలో ఒకటి చికగాఫ్‌లోయ. ఈ లోయలో జపానుసేను అమెరికనులు మట్టుపెట్టిరి."

అడవులలో పరిచితములైన మార్గములలో తప్ప జపానుసేన క్రొత్తమార్గములను త్రొక్కుటకు వెరచుచున్నది. ఆస్ట్రేలియనుసేన దానికి ఆ విధముగా వెరపుపుట్టించెను. మిత్రసేనలు సలాములాలోని జపానుసేనను ఒకకంటితో కనిపెట్టియున్నవి.

పై సంగతులను ఒక ఆస్ట్రేలియను సైనికాధికారి వెల్లడి చేసెను.

విమానదాడులు

మిత్రమండలి ప్రకటన:—

"మే 23 వ తేది సాక్రిస్టబాలు నీవిలో సురియల్లి అగ్రమునద్దగల ఒక అమెరికను సహాయనావను శత్రువిమానములు పాడుచేయగా అమెరికను లిక లాభము లేదని ఆ నావను తమంతట తామే ముంచివేసిరి.

వాషింగ్టను సంప్రదింపులు

జాయింటు ప్రకటన త్వరలో వెలువడును

వాషింగటను, మే 26:—

ప్రెసిడెంటు రూజువెల్టున్నూ చర్చిలున్నూ నేడుదయం కలిసి సంప్రతించిరని రూజువెల్టుగారి కార్యదర్శియగు స్టీఫెను యర్లీగారిట్లు వెల్లడించిరి.

రూజువెల్టుగారున్నూ చర్చిలుగారున్నూ ఇటీవల జరిపిన సంభాషణలనుగూర్చి ఒక చిన్నప్రకటన చేయుదురనియు, ఆ ప్రకటన నేడు వెలువడదనియు తెలియుచున్నది.

మిత్రసేనానులు ముందుజ వేయవచ్చు

వాషింగ్టను, మే 26:—

రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

అమెరికాలో రూజువెల్టు-చర్చిలు సంభాషణలు ముగిసినవి. అమెరికను నేతాధిపతులున్నూ, బ్రిటిషు నేతాధిపతులున్నూ సంప్రతించవలసిన విషయాలు సంప్రదించారు. ఇక శత్రువుపై సాగించవలసిన యుద్ధకార్యక్రమాన్ని వుపక్రమించవచ్చునని ఆశుపచ్చదీపము చూపించినట్లుగానే యిచట ప్రముఖులందరూ తలంచుచున్నారు. మిత్రరాజ్యాలకు గల యావస్తు శక్తియున్నూ ఆక్షరాజ్యాలమీద ప్రయోగించబడునని చర్చిలుగారు అమెరికాలో పత్రికా ప్రతినిధులతో అన్నారు.

విమానదాడుల పరమార్థము

ప్రస్తుతం ఇటలీకి చేరువగా ఉన్న లంకల మీదకు దండెత్తవలెనని అమెరికా కోరుచున్నది. అందుకొరకై నాందీ ప్రస్తావనగా ఆ లంకలమీదకు మిత్రవిమానాలు దాడి పెట్టి తీవ్రంగా నిరంతరంగా బాంబులు వేయుచున్నది. జర్మనీమీద జరిగే విమానదాడులు ఎటువంటివో ఇవి కూడా అటువంటివే అని అమెరికనులు భావించుచున్నారు. చర్చిలుగారు చెప్పిన మాటలలో లేని అర్థమును ఊహించకోరాదని ఇచటి బ్రిటిషుప్రముఖులు హెచ్చరించుచున్నారు.

చర్చిలు మాటల కర్థమేమి?

జపానుమీద యుద్ధం ప్రకటించవలసినదిగా రష్యాను చర్చిలు కోరుచున్నట్లుగా కొందరు చర్చిలుగారి మాటలకు అర్థము చెప్పుచున్నారు. కాని చర్చిలు యొక్క అభిప్రాయం అది కానేకాదు. ఇటలీ చేమరతుగా లొంగిపోవలసినదని చర్చిలు చెప్పియుండలేదు. మిత్రమండలి శత్రువును లొంగదీయుటకు తమ ఆయుధ సామర్థ్యము సి నమ్ముకొనియున్నది.

ఉభయఖండాలలో ఒకటే పర్యాయం యుద్ధం

లండను, మే 26:—

అమెరికాలో వాషింగటను నగరమందు ప్రెసిడెంటు రూజువెల్టుగారి పత్రికా ప్రతినిధుల సమావేశములో బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు యీ క్రింది విషయములను చెప్పిరి:—

యూరోపుఖండ యుద్ధమున్నూ, ఆసియాఖండ యుద్ధమున్నూ ఒకదాని తర్వాత ఇంకొకటి జరుగవు. ఏకకాలమందే జరుగుచుండును. అమెరికను ఫ్యాక్టరీలలో యుద్ధ సామగ్రుల ఉత్పత్తి చాలా బ్రహ్మాండంగా జరుగుచున్నది. అందుకు కృతజ్ఞులము. మా బ్రిటిషు నౌకానిర్మాణ శాలలందు నావ నిర్మాణము భారీప్రమాణంగా జరుగుతోంది. మా ఫ్యాక్టరీలలో కూడా హెచ్చుగా ఉత్పత్తి అవుతోంది. కనుక శత్రువును ఏరంగంలో భేదించుట సులభసాధ్యమో కనిపెట్టి కొట్టగలము. జర్మనీమీదను జపానుమీదనుకూడా ఒత్తిడి హెచ్చించవలెనని మాకోరిక.

జపానును కొట్టగలము

లండను, మే 26:—

డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక యిట్లు వ్రాసెను:—

ప్రాచ్య పశ్చిమవాసుల అభిప్రాయాలు సమన్వయించుటకు అసాధ్యమైనవికావు అది మన సామర్థ్యమును బట్టి ఉంటుంది. అట్టూదీవిమీద ఇప్పుడు సాగింపబడుచున్న అమెరికను దండయాత్రను బట్టి మన శక్తి మనము అనుకొన్నదానికంటె యెక్కువ త్వరగానే సమకూర్చుకోగలము.

నైరృతి పసిఫిక్

రక్షణశ్రేణులను శత్రువునిర్మించుచున్నాడు

న్యూగినీలో మిత్రసేనల ప్రతిఘటనం

వాషింగ్టను, మే 26:—

న్యూగినీలో ఒక భాగమగు పాపువానుండి జపానువారిని తరిమివేసిన తర్వాతి లాయే సలాములాలవద్ద స్థిరపడి శత్రువులలోయలో ప్రవేశించకుండ మిత్రసేనలడ్డుపడుచుండెను. బూనా సలాములాల మధ్యగల కోస్తాప్రాంతమున అచ్చటచ్చట మిగిలియున్న శత్రుసేనను నిశ్శేషమొనరించెను.

రక్షణశ్రేణుల నిర్మాణము

న్యూగినీ ఉత్తరతీరమునను పడమటితీరమునను జపానువారు బలమైన రక్షణలను నిర్మించుకొనుచున్నారు. ఈ ప్రదేశమునందంతటను గొప్పసేనను విమానదళములను సిద్ధముగా నుంచుట వారి సంకల్పము.

THE MARSHALL "HINDUSTAN" COLD-STARTING CRUDE OIL ENGINE



కొనుటకు ఖర్చు తక్కువ. పనిచేయించుటకు ఖర్చు తక్కువ.

పంపింగుయంత్రములు, పిండిమరలు, నల్లమిల్లులు, నూనెమిల్లులు నగైరాల డ్రైవింగుకు కొద్దిపవర్ యూనిట్‌గల హిందూస్థాన్ ఇంజన్లు శ్రేష్ఠమయినవి.

MARSHALL SONS & CO (INDIA) LTD.
CALCUTTA · BOMBAY · MADRAS · CAWNPORE · KARACHI · LAHORE · RANGOON.

వేలం నోటీసు

విజయనగరం బి. రాగా, పినతరిమి గ్రామం సర్వే, 18, 23, 24, 26, 27 సుమారు యె 99 00 ల బంజరు మెట్టు భూములు 1-6-43 తేదిని విజయనగరం కోటలో సాయంకాలం నజరానాకు బహిరంగముగ యేలం వేయబడును.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
యెస్టేటుకలెక్టరు, విజయనగరం.

కావలెను

"తెలుగు ప్రధానభాషగా గల మాంటెస్సోరీ పాఠశాలలో ఇంగ్లీషు, గణితము, చరిత్ర, భూగోళము, గృహ నిర్వహణము బోధించుటకై బి ఏ, ఇంటర్మీడియేటు, మెట్రికు ప్యాసైనట్రైండు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు కావలసియున్నారు. కనుక, వయసు, యోగ్యతలు, అనుభవము, కావలసిన జీతము తెలుపుచు దరఖాస్తులు పంపుకొనవలెను. కార్యదర్శి, బాలికల ఉన్నత పాఠశాల, నారాయణగూడెము, హైదరాబాదు, (డకన్.)"

EDUCATIONAL

త్వరగా మెట్రిక్యులేట్లు అగుటకు పదేండ్లకు పైబడిన బాలికలకు ప్రత్యేక తర్ఫీదు యివ్వబడును. నాట్యము, సంగీతముగూడ నేర్పబడును.
ఆంధ్రమహిళాసభ, సైదాపూరు, మద్రాసు.

బిసెంటు థియసాఫికల్ హైస్కూల్
అడయారు, మద్రాసు.
డైరెక్టరు, శ్రీమతి రుక్మిణీదేవి. డాక్టర్ మేరియామాంటెసోరీగారి స్వంత పరిశీలన క్రింద బోధనము - మత, జాతీయ, విజ్ఞానములకు సంబంధించిన విద్య గరుపబడును. స్కూలు జూన్ 21 వ తేదీ తెరువబడును.
ఆదర్శప్రాయమైన పరిసరములు, బాలబాలికలకు కలిపి విద్య నేర్పబడును. నివాసవసతులు, హౌస్‌మాస్టర్లు, లేడీ సూపరింటెండెంటుగార్ల యజమాయిషి. ప్రతివారి యందు శ్రద్ధ తీసికొనబడును. రెసిడెంటు మెడికల్ ఆఫీసరు, మంచిఆహారము, బ్రాస్తానులవంట, కళలు, వృత్తులు, గొప్ప యోగ్యతలుగల కళాశ్రేష్ఠులు భారతీయ విదేశీయుడు పాధ్యాయులచే ప్రత్యేకముగా శ్రేయినిరీయివ్వబడును. పగటిపూట చదువుకొనువారికి రాకపోకల సౌకర్యములు గావింపబడును. పట్నికు యెజ్జాయిషీనములలో గొప్ప ఫలితములు. వివరములకు 4 ఆణాల పోస్టేజి పంపి హెడ్ మాస్టరుగారిపేర వ్రాసుకొనవచ్చును.

మెన్సు గర్భధారణంవల్లగాని, దేహ యేకారణంవల్లగాని దీర్ఘకాలంనుంచి, నిలిచిపోయిన బహిష్టు స్రావాన్ని, 'రిక్షుప్రకర్తిని' (గవర్నమెంటు రిజిష్టర్డు) ఒక్క రోజులో తిరిగి చేకురుస్తుంది. రు 2/8, సంతాన నిరోధం. 'పర్వతి' శాశ్వతం కుండుటానికి రు. 3/-, తాత్కాలికం రు. 1/8/-, వి. పి. 0-12-0.
Kaviraj. R. CHAKRAVORTY, Ayurvedsastri (A. M.) Bhowanipur, Calcutta.
ప్రాప్తిస్థలము—అప్పా రావు, బైనబజారు, మద్రాసు.

సంతాన నిరోధం 'దంపతి-సఖ' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, శుభప్రసవం—'మంబతి-తేదని' మంతశాలం నుంచైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24గంటలలో చేకురుస్తుంది. రు. 2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్తువ 'మదన బలాన రత్నకళ' లోత్పాయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి వ్రాస్త్ర రక్తాన్ని పుట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A.P.) Jalpaiguri. Branch:—70, Cornwallis St., Calcutta.

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్కువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూ గోల్డు ఆభరణాలను తయారుచేసి ప్రజల కోరికవలె యీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా వుండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 వైన, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే శాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీమరకులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)
FANCY NEW GOLD WORKS, Post Box 282, (A. P, M) Lahore.

శగలకు రామబాణం
మనసారవిందిని
ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందుకు శగలోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు వజ్రాయుధము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు వందని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 7
టి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరు జిల్లా

గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ బ॥ నవమి
1943 సం॥ మే 28 శుక్రవారం
శ॥ న ఉ 8-23 పూర్వా ఉ12-43 వర్జ్యం రా 9-57 ల 11-29 కు.
బ॥ దశమి మే 29 శనివారం
శ॥ ద ఉ 6-37 ఏకాదశి తె 5-3 ఉ భా ఉ 11-47 వర్జ్యం రా 11-33 ల 1-7 కు.

ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ వైశాఖ బ॥ అష్టమి గురువారము

ఇండియా - బ్రిటను నిశ్చయం

"సమాధానం కావాలంటే గాంధిగారు నాకే సరాసరి ఎందుకు వ్రాయరాదు! అలా వ్రాస్తే ఆతనిని అడ్డగించ గలవారెవరు? ...ఈ దేశంలో ఇపుడున్న ప్రభుత్వం ఎంతబలవంతమైన దైనా— ఈ ప్రభుత్వాన్ని గురించి మీ రెన్నైనా చెప్పండి— నా కతనిచే వ్రాయబడిన జాబును ఆపుటకు ధైర్యంతో సాహసించనని ఒక్క క్షణమైనా విశ్వసింపజాలను. ప్రభుత్వమువారా విధంగా ఆపిన యెడల, అది చాలా లోపమైన వ్యవహారంగానే పరిణమిస్తుంది." కాయిద్ - ఎ - ఆజం జిన్నాగారు ఇటీవల అ. భా. ముస్లింలీగు సమావేశమున కధ్యక్షత వహించుచు పల్కినమాట లివి. మాటలు కాదు సింహగర్జనములు. జిన్నాగారీ విధముగ గర్జించి, ఎక్కువరోజులు కాలేదు. స్రోతల వీనులయందవి ఇంకను ప్రతిధ్వనించుచునేయున్నవి. దీని కపుడే, రాజప్రతినిధి నుండి పిలుపులున జవాబు వచ్చినది.

గాంధిమహాత్ముడు, జిన్నాగారిని దర్శించుటకు ఆతనితో సమాధాన పడుటకు ఎపుడును ప్రయత్నలోపం చేయలేదు. జిన్నాగారు గర్వాతిరేకంతో ఎన్ని అవమానము లొనర్చినా గాంధిజీ లక్ష్యపెట్టక హిందూమహమ్మదీయ స్నేహార్థియై ఎన్నోసాయలు జిన్నాగారిచుట్టును తిరిగినదినములు గలవు. జిన్నాగారు గాంధిజీని కాంగ్రెసునాయకులను అవమానించుటయేగాక, తన కేమి గావలెనో స్పష్టముగ దెలుపుటకుగూడ నిరాకరించెను. అందుచే విసిగి, జిన్నాగారికి సమాధానోద్దేశం లేదని వారు నిశ్చయించుకొన వలసివచ్చింది. జిన్నాగారికి సమాధానోద్దేశ మేర్పడిన దని ఏమాత్రంతోచినా రెక్కలు కట్టుకు వచ్చి జిన్నాగారి ముందు వ్రాలుటకు గాంధిజీ సదా యింపడనుపయం ప్రతివారికీ తెలిసినదే. అదేవిధమున గాంధిజీ, జిన్నాగారి ఉపన్యాసము చదివిన వెంటనే, జిన్నాగారిని దర్శించి మాటలాడు నభిలాషను వెల్లడించుచు, జిన్నాగారికొక జాబు వ్రాసి, దానిని జిన్నాగారికి అందజేయవలె నని భారతప్రభుత్వమును గోరెను. కాని, ప్రభుత్వమువారా జాబును జిన్నాగారికందుటకు నిరాకరించి ఏపని నొనర్చుటకు ప్రభుత్వమునకు 'గుండె లుండవని' జిన్నాగారన సాహసించిరో, ఆ పనినే ప్రభుత్వమువారిపుడు గావించిరి. తన ప్రసంగములకు రాజప్రతినిధి యొసగిన ఈ సమాధానమును చూచుకొని జిన్నాగారిపు డేమి చేసెదరు? ఇపుడైనను కండ్లు తెరచి బ్రిటిషు రాజ్యతంత్రమును అర్థమొనర్చుకొనెదరా?

కాని ప్రభుత్వమువారీ సందర్భమున గావించినప్రకటన, చాల క్లిష్టమగు కొత్తసమస్యల దెచ్చిపెట్టుచున్నది. ఇంతవరకును ప్రభుత్వమువారు రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు, కాంగ్రెసు - ముస్లింలీగులకు సమాధానముకుదురకపోవుటనే ప్రధాన కారణముగ దెలుపుచుండిరి. అట్టి సమాధానము కుదిరినయెడల, రాజ్యాంగసమస్య పరిష్కార మగునని యు, క్రిప్సుగారి సూచనలు ఇంకను అటులనే నిలచియున్నవని యు ఎమెరీమంత్రి పార్లమెంటు సభలో వెల్లడించుచుండెను. క్రిప్సుగారు 15 వేలమైల్ల ప్రయాణమొనర్చి ఇండియాకు వెళ్లెను గాని, కాంగ్రెసు నాయకులు— జిన్నాలు ఒకరినొకరు కలుసుకొనుటకు కొన్ని గజముల దూరమైనను కదలుట కిష్టపడలేదని గూడ అతడు ఎత్తిపొడిచెను. భారతీయులలో వీరింతగ పట్టుపట్టుచున్న ఏకీభావము యేర్పడవలె ననినయెడల, గాంధిజీ జిన్నాలు కలసి మాటలాడుకొనుట అవసరము. వారు భయులును అట్టి సంభాషణలను వాంఛించుచున్నపుడు గూడ, ఆటంకపరచుట— భారతీయులలో ఏకీభావ మేర్పడకుండ— ప్రత్యక్షముగ నడ్డగించుటగాదా? ఈ సందర్భమున "సంగ్రామముముగియువరకు గాంధిగారిని గాని, ఇతర కాంగ్రెసునాయకులను గాని రాజకీయచర్చలయందు పాల్గొనచ్చునుద్దేశము" బ్రిటిషు అధికారుల కేమాత్రమును లేదని రాయిటరు విలేఖరి దెలుపుచున్నాడు. కాంగ్రెసు నాయకులు పాల్గొనని రాజ్యాంగసమస్యా పరిష్కార మసంభవము. కనుక, దీనినిబట్టి, సంగ్రామము ముగియువరకు, రాజ్యాంగ ప్రతిష్టంభనను పరిష్కరించు మాట దలపెట్టరాదని బ్రిటిషుప్రభుత్వము నిశ్చయించుకొనినటుల స్పష్టపడుట లేదా? అట్టిచో నీప్రతిష్టంభనకు కాంగ్రెసు కారణమనియు క్రిప్సు సూచన లింకను నిలచియున్న వనియు చెప్పుట కంటె అసత్య ముండునా?

గాంధిమహాత్ముని తిరిగి భారత రాజకీయములయందు పాల్గొననిచ్చుటకు ప్రభుత్వమువా రొక పరతు పెట్టిరి. గాంధిజీ అశాస్త్రీయ మగు సమష్టి ఉద్యమమును ప్రోత్సహించెనని ఆరోపించి, తనకాయుద్యమముతో సంబంధము లేదని నిరూపించి, తనను వదలిన ప్రమాదము లేదని గాంధిజీ ప్రభుత్వమువారిని సంతృప్తిపరచినగాని మరల ప్రజాహితోద్యమములలో పాల్గొనని యరట! వారితో రాజకీయ సంభాషణలకు గాని ఉత్తరప్రత్యుత్తరములకు గాని సౌకర్యంలొనగరట. దౌర్జన్యచర్యల మహాత్ముడు ప్రోత్సహించెనని ఎవరు ఋజువుచేసిరి! ఆరోపణ గావించునదియు నేరస్తుడని నిర్ణయించునదియు గూడ బ్రిటిషు అధికార వర్గమేనా! ఈ విషయమై తమ యారోపణలు నిజమని ప్రభుత్వమువారికి నమ్మకమున్నచో - గాంధి మహాత్ముడును ఇతర నాయకులును నోరునటుల - విచారణకు పెట్టుటకేల సంశయింపవలెను. ప్రపంచ సామ్రాజ్యచరిత్రలో, ఇట్టిసురహంకారవాక్యములు క్రొత్తగాదు. అవి చాల సుపరిచితము లగు పదములు. బ్రిటిషుప్రభుత్వమే 20 వత్సరముల క్రింద, ఐర్లండు నాయకుడగు డివెలరా యెడల నిటులనే వ్యవహరించెను. కాని తుదకాతనితోనే సమాధాన పడవలసి వచ్చెను. అటులనె ఇపుడు గాంధిమహాత్ముడు. బ్రిటిషు ప్రభుత్వము వారాతని కారాగారమున బంధింపవచ్చును; కాని 40 కోట్ల భారత ప్రజా హృదయ పీఠముల నుండి తొలగింపగలరా?

బర్మా పరిపాలన ఇండియానుండే జరుగును

లండను, మే 26:—
1935 వ సం॥పు గవర్నమెంటు అక్టు బర్మా అక్టు 139 సెక్షను ననుసరించి, బర్మా గవర్నరు 1942 సం॥ డిసెంబరు 10 తేదీన గావించి యుండిన ప్రొక్లమేషనును యింకొక సంవత్సరము వరకు అమలులో నుంచుట కంగీకరింపవలెనని శాసనసభలో నేడు ఇండియా, బర్మా మంత్రి ఎమెరీగారు ప్రతిపాదించిరి.

బర్మా పరిపాలన కొనసాగింపబడుచున్న విధము

ఎమెరీగారిట్లు చెప్పిరి.—
బర్మాను జపానువారాక్రమించినదిలగాయతు, బర్మా ప్రభుత్వ నిర్వహణమున కాధారభూతమైన వాస్తవికస్థితిని యింకా ఒక సంవత్సరము వరకు సభవారంగీకరింపవలెనని ప్రతిపాదనము కోరుచున్నది. న్యాయశాస్త్రరీత్యా యిందువిషయమై చెప్పదగినదింతేకాని బర్మా పరిపాలనము, చాలావరకు భారత దేశమునుండి యెట్లు కొనసాగింపబడుచున్నదో, బర్మా సరిహద్దున యింకను మన క్రిందనున్న ప్రాంతముల పరిపాలనమెట్లు కొనసాగింపబడుచున్నదో తమకు క్లుప్తముగా జ్ఞాపకము చేయవలెనని సభవారు వాంఛించుచుండవచ్చును.

ప్రభుత్వ నిర్గమనము

గత మే మాసములో జపానువారు దేశములో విస్తారభాగమును ఆక్రమించుకొన్నతరువాత బ్రిటిషు ప్రభుత్వమువారి ఉత్తరువుల ననుసరించి బర్మాగవర్నరు సర్ రెజినాల్డు డార్మన్ గారు భారతదేశము వెళ్లితి. గవర్నరు వెళ్లుటకు పూర్వమే ప్రధానమంత్రి, ఆర్థికశాఖామంత్రి, ఐరోపియ, భారతీయ, ఆంగ్లో-హైందవ, ఆంగ్లో - బర్మను ఉద్యోగులు ఇండియా వెళ్లియుండిరి. అదిగాక కొంతమంది బర్మా ప్రభుత్వాధికారులు గూడ భారతదేశములో తలదాచుకొనిరి. బర్మాలో నివసించు భారతీయులును, ఐరోపియులును చాలమంది భారతదేశమునకు పంపివేయబడిరి. ఈ పరిస్థితులలో, భారత రాజప్రతినిధి ఆదరించి, సహాయము చేయుటచే, తాను వెంటనే నిర్వర్తింపవలసిన విధులను నిర్వర్తించుటకు గాను సర్ రెజినాల్డు డార్మన్ స్మిత్ గారు సిమ్లాలో తనప్రభుత్వము నేర్పరచుకొనగలిగెను. బర్మానుండివచ్చిన అనేక లక్షలమందికి సహాయము చేయుట, వారి వసతికై యేర్పాట్లుచేయుట, కొన్ని సందర్భములలో ద్రవ్యసహాయమునుగూడ చేయుట అయిన నిర్వర్తింపవలసిన పనులలో ముఖ్యమైనదిగా నుండెను. ఈ విషయము లన్నిటియందును, బర్మా ప్రభుత్వము వారికి ఇండియా ప్రభుత్వమువారును, రాష్ట్రీయ ప్రభుత్వములవారునుచాలా సహాయము చేసిరి. యుద్ధము జరుగుచున్న సరిహద్దు ప్రాంతములోను, బ్రిటిషువారి అధికారమును కొంతవరకు చెలాయింపనిలను ప్రాంతములలోను, మిలిటరీవారి అజమాయిషీకి లోబడి పరిపాలనము కొనసాగించుట బర్మా గవర్నరు స్వితీయకర్తవ్యమై యుండెను. దీనితో బాటు మనచేయి జారిపోయిన ప్రాంతములను మరల సంపాదించుటకు మిలిటరీ అధికారులు చేయుచున్న ప్రయత్నములకు తమకు వీలైనసహాయమంతయు చేయవలెనని బర్మా ప్రభుత్వోద్యోగులకు ఉత్తరువులు గావింపబడెను."

సభవారు ప్రతిపాదనము నామోదించిరి.

ప్రభువుల సభలో చర్చ

1942 వ సం॥ డిసెంబరు 10 వ తేదీన బర్మా గవర్నరు గావించిన ప్రొక్లమేషను యింకొక సంవత్సరము వరకు అమలులో నుంచుట కంగీకరింపవలసినదని ప్రభువుల సభలో గూడ ప్రతిపాదింపబడెను.

బర్మా మంత్రి ఎమెరీగారిట్లు చెప్పిరి:—
బర్మా సివిల్ పరిపాలనమును, పునర్నిర్మాణము సమస్య, రోడ్లు, రైల్వేలపునర్నిర్మాణము సమస్య యిప్పుడు పరిశీలింపబడుచున్నది. కాని బర్మా శాసనసభ యిప్పుడు సమావేశ మగుటకు వీలులేక పోవుటనే, రాజ్యాంగ విధానమును అమలు చేయ వీలు కలుగకున్నది. ఈ కారణముచే, ప్రభుత్వాధికారముల నన్నిటిని గవర్నరు పరము చేయుటకు బర్మా ఆక్టులో గల అధికారములను ఉపయోగించుకొనుటయవసరమైనది. అస్పటినుండియు మంత్రులు శాసనసభసభ్యులకు మంత్రులుగాక, గవర్నరుడ అధ్యక్షులయ్యరు. ఐనను, మంత్రులుగా నుండినప్పటికిని రెట్లు తోడ్పడుచుండిరో యిప్పుడు గూడ అట్టు తోడ్పడుచున్నారు. ఇప్పటికిట్టి బాధ్యతాయుతములను పనులు నిర్వర్తించుచుండిరో యిప్పుడు గూడ అట్టి బాధ్యతాయుతమగు పనులనే నిర్వర్తించుచున్నారు.

వింటర్టను ప్రభువు

చాలా కష్టకాలములో ప్రభుత్వము నందలి బర్మీసు సభ్యులు చాల ధైర్యసాహసములతో ప్రవర్తించినట్లు ఒక గొప్ప అధికారి ద్వారా తనకు తెలియవచ్చెననియు, బర్మా భవిష్యత్ ప్రభుత్వమున కిది శుభసూచకమనియు కాన్సర్వేటివ్ పార్టీకి జెందిన వింటర్‌టన్ ప్రభువు చెప్పెను.

ఇండిపెండెంటు పార్టీ సభ్యుడగు హోర్నెగారు ప్రసంగించుచు, మాజీమంత్రులు యిప్పుడు న్యాయశాస్త్ర రీత్యా మంత్రులు కాకపోయినను, యింకను వారు మంత్రుల నిర్వర్తింపవలసిన విధులను నిర్వర్తించుచున్నారని ఎమెరీగారు ప్రకటించుటవల్ల సాధ్యమైనంత త్వరలో బర్మాలో రాజ్యాంగ విధానమును పునరుద్ధరించుట ప్రభుత్వమువారి యుద్దేశ్యమైనట్లు స్పష్టమగుచున్నదని చెప్పిరి.

స్టాన్లీప్రభువు

బర్మాదేశము ఆక్రోశలికి వచ్చుచున్నప్పుడు బర్మావారు మాచుమ నూరకుండిరని గావింపబడిన ఆరోపణలు యెంతమాత్రమును నిజముకావనియు, బ్రిటిషువారు మనకు తప్పుచుండినప్పుడు ఎవరో అనామకులను బాబాలు కొద్ది ప్రజలుతప్ప బర్మాయందలి గ్రామస్థులందరు బ్రిటిషుసైనికులకు సంపూర్ణముగా తోడ్పడిరనియు, బ్రిగేడియర్ విన్‌గేటు బర్మాలోనుండెనని బర్మావారికి తెలియనుండినను, తమకు ఆపద సంభవించినను లెక్కచేయక, అడవులలో ఆయన చేరుచుండిన యుద్ధమునకు తోడ్పడిరనియు కాన్సర్వేటివ్ పార్టీ సభ్యుడగు హర్ స్టాన్లీ పిలిగారు చెప్పిరి.

ప్రతిపాదన మేకగ్రీవముగా నామోదింపబడెను.

బ్రిటను రష్యా ఒడంబడిక

లండనులో వార్షికోత్సవం

లండను, మే 26:—
ఇంగ్లాండు-రష్యా ఒడంబడిక మీద 26-5-42 తేదీని సంతకములు చేయబడెను. ఆ ఒడంబడిక వార్షికోత్సవము సందర్భమున నేడు లండనులో బ్రిటిషు విదేశాంగమంత్రి యగు యీడెనుగారు విందుచేసిరి. ఆ విందుకు లండనులోని రష్యను రాయబారి యున్న రష్యను రాయబారి కార్యాలయములోని ఉద్యోగులును హాజరైరి. బ్రిటిషు యుద్ధమంత్రివర్గమువారు చాలామంది హాజరైరి. యుద్ధవ్యవహారశాఖాధిపతులుకూడా వచ్చిరి.

మోలటోవుగారి వర్ణన

లండను, మే 26:—
బ్రిటిషు విదేశాంగమంత్రి యీడెనుగారికి ప్రత్యుత్తరముగా రష్యను విదేశాంగ కార్యదర్శియగు మోలటోవుగారిట్లు చెప్పిరని మాస్కో రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను.
ఈ ఒడంబడికవల్ల ఇంగ్లాండుకు రష్యాకు అయికమత్యము వృద్ధియైనది. ఇంగ్లాండు-రష్యా-అమెరికా ఒక్క కూటముగాచేరి యుద్ధం చేయుటవల్ల యీ మిత్రరాజ్యాలబలము అంతకంతకు హెచ్చుచున్నదని శత్రువు గ్రహిస్తున్నాడు. శత్రువు దేవరతుగా లొంగిపోయేవరకు శత్రువు పై తీవ్రంగా దెబ్బకొట్టబడును. యుద్ధానంతరం స్వతంత్రరాజ్యాల స్వాతంత్ర్యమును కాపాడుటకు స్థిరమైన శాంతి ప్రతిష్ఠాపన జరుగవలెను. అందుకొరకు కూడా యీ మిత్రరాజ్యాలు ఏకీభవించి పనిచేయును.

న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

న్యూయార్కు టైమ్సుపత్రిక యిట్లు వ్రాయుచున్నది. 50 రాజ్యాలు మిత్రమండలిలో చేరియున్నవి. ఈ మిత్రరాజ్యాలపైత్రి కంతకును బలమైన పునాదిరాయివంటిది రష్యా-ఇంగ్లండుమైత్రి పత్రము. మిత్రరాజ్యాల యీ మైత్రివల్లనే నేడు బలాబలములు తారుమారై శత్రువు వెనుకంజ వేసి మనము ముందంజ వేయగల్గితిమి.

యుద్ధానంతరం యీ మైత్రి ఉంటుంది

సిడ్నీ, మే 26:—
ఆస్ట్రేలియా ప్రధానమంత్రి కర్టిగారిట్లు చెప్పిరి.
ఆంగ్లో రష్యను ఒడంబడిక స్వల్ప విషయం కాదు. శత్రువుల నిరంకుశలోకపీడనమును నిర్మూలించుటకు రెండు పెద్ద రాజ్యములకు మైత్రి కల్పించిన ఒడంబడిక ఇది. యుద్ధానంతరం ఆయిరోపా ఖండములో శాంతి నెలకొల్పుటకుకూడా యీ మైత్రి కొనసాగు చుండగలదు.

యుద్ధారంభము నుండి అమెరికను సైనికుల నష్టాలు

వాషింగటను, మే 26:—
యుద్ధారంభము నుండి అమెరికను నష్టాల సంఖ్య మొత్తము 83756 అని యుద్ధవార్తా ప్రచార శాఖ యీవాళ దెలిపెను. 13610 మంది చనిపోయారు. 1829 మంది గాయపడిరి. ఈ సమాచారములు సైనికుల బంధువులకు తెలుపబడెను.

జిన్నాసంచూడ గాంధికోరిక

(1-వ పేజి తరువాయి)

యీ ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడినట్లు ప్రజాహిత వ్యవహారములలో మరల పాల్గొనునిచ్చుచో, ఉపద్రవము కలుగదని గాంధిగారు ఇండియా ప్రభుత్వమువారికి సంతృప్తి కలిగించువరకు ఆయనను రాజకీయ చర్చలలోను, రాయబారములలోను పాల్గొనవిచ్చు ఉద్దేశ్యములేదు.
ఈ పద్ధతి నాధారము చేసికొనిరో గాంధిగారిని చూచుటకు విలియము ఫిలిప్సు, సర్ తేజబహాదూరు సప్రూ మున్నగువారికి అనుమతి నిరాకరింపబడెను. ఇండియా ప్రభుత్వవైఖరి అమెరికా సం॥ రాష్ట్ర కాంగ్రెస్ సభలో ప్రధాని చర్చిలుగావించిన ఉపన్యాసమునకు అనుగుణముగా నున్నది.

మాంచెస్టరుగార్డియను విమర్శ

మాంచెస్టరు, మే 27:—
ఈ వారశ పొద్దున్న దెలువడిన మాంచెస్టరుగార్డియను పత్రిక ప్రధాన వ్యాసంలో గాంధిగారి లేఖను జిన్నాగారికి పంపుటకు రాజప్రతినిధి అంగీకరించకపోవడమును గురించి ఇట్లు వ్రాయబడెను.
జిన్నాగారికి పంపవలసిందని కోరుతూ గాంధిగారు రాజప్రతినిధికి పంపిన లేఖను తాను జిన్నాగారికి పంపజాలనని రాజప్రతినిధి తెలియజేశాడు. ఇది ప్రభుత్వంవారన సరిస్తున్న పద్ధతికి సంగత మేకావచ్చును గాని ఒక దేశమును పరిపాలించే బాధ్యతను వహించిన రాజ్యాగవేత్త యెల్లప్పుడును వక్రవిధమైన పద్ధతినే అవలంబిస్తూ వుండడమే ప్రధానమైన సుగుణంకాదు. ఇండియా దొరతనంవారే యివరకు చాలాసారులు పరస్పర విరుద్ధములైన పద్ధతులను అవలంబించి వున్నారనే మేము వ్రాయకపోతే వారికి అన్యాయం చేసినవారమవుతాము.
ఈ విశిష్ట పద్ధతిని కడవరకును కూడా అవలంబించడానికి యిండియా దొరతనం వారు నిశ్చయించారా?
గాంధి జిన్నాగారలు సమాధానపడి ఇండియాలో అయికమత్యమును కలిగించవలెనని బ్రిటను యిండియా దొరతనాలవారు మాటిమాటికి చెబుతూవున్నందున యిటువంటి ఐకమత్యమును కలిగించవలెనని నేను బహిరంగంగా గాంధిగారిని కోరాను. ఇటువంటి ఐకమత్యమును కలుగజేయగల అవకాశం నాకు వుంది. కాని దీనికి యిండియా దొరతనంవారు అడ్డుతగిలారు, అని జిన్నాగారు దొరతనంవారిపై నింద మోపడానికి దీనివల్ల అవకాశం కలుగలేదా?
జిన్నాగారితో సమాధాన పడడానికి నేను సిద్ధంగానే వున్నానుగాని యిండియా దొరతనంవారికిది యిష్టంలేదు అని గాంధిగారు యిండియా దొరతనంవారిపై యెందుకు నిందమోపగూడదు?
ఇండియాలో దొరతనంవారు అన్ని పక్షాలవారినికూడా ప్రతికూలురనుగా చేసుకోవడం సరియైన పద్ధతియేనా?
ఇతర నాయకులు గాంధిగారితో మాట్లాడితే సమాధానమున్ను అయికమత్యమున్ను కలుగుతాయేమో, వారు గాంధిగారితో మాట్లాడడానికి దొరతనంవా రెందుకు అనుమతి నియ్యగూడదు?"

యార్కుషైరు పోస్టు పత్రిక

దీనిని గురించి లీడ్సులో వెలువడుతున్న యార్కుషైరుపోస్టు పత్రిక ఇండియా దొరతనంవారి నిర్ణయములను సమర్థిస్తూ ఈ వారపంపాదకీయ వ్యాసంలో వ్రాసింది.
జిన్నాగారున్ను గాంధిగారున్ను కలసి మాట్లాడడానికి అనుమతిని యిస్తే కాంగ్రెసు ముస్లింలీగు పార్టీలకు సమాధానం కలుగకుండ ధైర్యంగా యెవరైనా చెప్పగలరా? సమాధానం కలుగకపోవడమే కాకుండా యిదివరకు జరిగిన అల్లరులవంటి అల్లరులు మళ్లీ దేశంలో యీ సంభాషణల్లు ప్రారంభం కావడానికే యెక్కువ అవకాశం కలుగవచ్చును. అలాగు జరిగితే మళ్లీ చాలాగొప్ప ప్రమాదమే కలుగకుండ. యిండియా దొరతనంవారు అతికరుకుగా పనిచేయడంవల్ల కృత్యాన్యవస్థమీద యీ అల్లరులను అణచివేసి దేశంలో శాంతిని యేర్పరచగలిగారు. మళ్లీ అంతా మొదటికివస్తోంది. అని యీ పత్రిక వ్రాసింది.
ఇప్పుడు మొదటిసారి గాంధిగారు యీ కోరికను కోరారు. దానికి దొరతనంవా రంగీకరిస్తే గాంధిగారున్ను జిన్నాగారున్ను కలసి మాట్లాడుతారు. కాని అంతటితో యీ తతంగం పూర్తికాదు. జిన్నాగారు తెలిపే సంగతుల గురించి భారత కాంగ్రెసు కార్యవర్గసంఘ సభ్యులతో తాను మాట్లాడడానికి అనుమతి నియ్యవలసిందని గాంధిగారు మళ్లీ కోరుతారు. దేశములో అన్ని పార్టీల నాయకులను కలిసి ఆలోచించవలెను. గనుక కాంగ్రెసు నాయకుల నందరినీ కూడా వదలవలెనని తరువాత అన్నిపక్షాల వారున్ను కూడా కలసి కోరుతారు. ఇంతవంటి అవకాశంకోసమే కాంగ్రెసు నాయకులు నేర్పుతో నిరీక్షిస్తున్నారు. వారి కిటువంటి అవకాశం మళ్లీ లభించినందుకే తమ పదవుకటి స్థానమును ప్రతిష్ఠను మళ్లీ బలపడడానికి వారు గట్టి ప్రయత్నం చేసి తీరుతారు. కాంగ్రెసువారు ఎల్లప్పుడు భారత రాజకీయరంగంలో ముక్కులి చురుకుగా పనిచేస్తూ వుంటారు. అని యీ పత్రిక వ్రాసింది.

రష్యాయుద్ధం:

చెరి 40 లక్షలసేన

ఫ్రోరసు-గ్రామానికి సన్నాహాలు

లండను, మే 26:—
ఇటాలియను రేడియో ఇట్లు చెప్పినది:—
"గడియాలో ఉత్తరమున లెనిన్గ్రాదు నుండి దక్షిణమున నల్లసముద్రమువరకు జర్మనులకు 200 డివిజనలు అనగా 40 లక్షల సేన రష్యనులకు 40 లక్షలసేన సిద్ధముగా నున్నది. అపూర్వ భయంకరయుద్ధము ప్రారంభమగుటకు యెంతోకాలము పట్టదు."

సోవియట విజయం

మాస్కో, మే 26:—
మాస్కోరంగ ఉత్తరభాగమున కాలిను ప్రదేశములో సోవియటు సైనికదళములు మూడు స్థలముల నాక్రమించెను.
లెనిన్గ్రాదు రంగమున లెనిన్గ్రాదు నగర సమీపమున 8 జర్మను విమానములు కూల్చబడినవి.

యూక్రేను రంగమున

యూక్రేను రంగమున రాస్టావుకు పడమర జర్మను గస్తీదళములు సోవియటు ఫిరంగులకు గురియై వెనుకకు మరలెను. లిసిచాన్స్కి ప్రదేశమున ఫిరంగు లుపయోగించుచు డాన్టెట్సునదిని దాటుటకు యత్నించిన జర్మనులు అధికనష్టముతో వెనుకకు మరలవలసినవారైరి. క్యూబాన్ ప్రదేశమున శత్రువుకు ఇట్టి పరాజయమే సంప్రాప్తమయ్యెను.

గాంధి విడుదల జిన్నా కోరవలెను

పి. సి. జోషిగారి సూచన

బొంబాయి, మే 27:—
బొంబాయిలో సమావేశమయిన అ. భా. కమ్యూనిష్టుమహాసభయందు కార్యదర్శి, పి. సి. జోషిగారు యిట్లు దెలిపిరి:—
"గాంధిని విడుదల చేయమని జిన్నాగారు తప్పక కోరుతారని నా ఆశయము. దేశంలో యేర్పడిన ప్రతిష్టంభనను తొలగించుటకు గాంధి-జిన్నాల సమావేశం తప్ప వేరొక సాధనోపాయం లేదు. యీ విషయం కమ్యూనిష్టు లిదివరకే నొక్కివక్కాణించియున్నారు. గాంధి యిప్పుడు తలపెట్టింది చాల పెద్ద సంకల్పం. కాబట్టి కాంగ్రెసునాయకుల విడుదలకొరకై జిన్నాగారు కోరుకోవలెను. యావద్భారతదేశం జిన్నాగారిమీద దృష్టిసారించి యున్నది. వారు దేశానికి అశాభంగం కలుగచేయగూడదు.

తీర్మానములు

జర్మను సేనలను ధైర్యసాహసములతో యెదిరించుచున్న రష్యను సేనలను యీ సభవారు ప్రశంసించుచున్నారు. భారతదేశపు తూర్పు సరిహద్దులలో జపానువారి నెదిరించుచున్న బ్రిటిష్ అమెరికను సేనలను యితర సేనలను యీసభవారు అభినందించుచున్నారు. భారతీయ సేనల నభినందించుచు ప్రత్యేక తీర్మానం గావించబడెను.
కమ్యూనిష్టులనందరిని జెయిల్లనుండి విడుదల చేయమని కోరుచు ఒక తీర్మానం గావించబడెను.

శాంతిరక్షణకు అంతర్జాతీయ సైనికదళము

బ్రిటిషులేబరుపార్టీవారి సూచన

లండను, మే 26—
లండనునందలి రాయిటరు ప్రత్యేకవి

స్త్రీలకు పౌరసత్వపు హక్కులు

ఆదర్శప్రాయమగు జీవితం గడపుటకు అవకాశాలు

నైజాంరాష్ట్ర ఆంధ్రమహిళాసభలో శ్రీమతి సీతాకుమారిగారి అధ్యక్షోపన్యాసం

హైదరాబాదు, మే 25:— నిన్న సాయంత్రము ఆంధ్ర మహాసభ జరిగిన పెండాలులోనే నిజాంరాష్ట్రాంధ్ర మహిళా మహాసభ సమావేశము జరిగినది. ప్రార్థన తరువాత ఆహ్వానసంఘ కార్యదర్శులైన శ్రీహాల్వాయి సంధ్యాపఘు రాణిగారును శ్రీమతి ఆలిమేలు మంగతాయారమ్మగారు సభికులకు స్వాగతమొసగిరి.

హైన్మాట అధ్యక్షురాలగు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు తమ అధ్యక్షోపన్యాసము చదివిరి. అందలి ముఖ్యభాగము క్రిందట ప్రకటింపబడినది.

ఉద్యమ చరిత్ర

జోగినేపల్లిలో కొద్దిమంది సభ్యురాండ్రతో శ్రీ నిడింపల్లి సుందరమ్మగారి అధ్యక్షతక్రింద జరిగిన మన మహిళాసభ క్రమంగా తెలంగాణములో సానలుదీరినజాతి రత్నములవంటి యధ్యక్షురాండ్రచే నేతృత్వంపబడి, నేడు రాజధానీ నగరమైన ఈ హైదరాబాదు నగరంలో మహోజ్వల వైభవోపేతంగా జరుగబడుచున్నది. రాష్ట్రేతర మహిళోద్యమములవలెనే మన యుద్యమము గూడా క్రమక్రమాభివృద్ధిని పొందుచున్నది.

మన సంస్కృతి

మన సంస్కృతి నిన్నటిది నేటిదిగాదు. ఋగ్వేదకాలమునుండి ఆంధ్రులకు ప్రత్యేక ప్రశస్తిగలదు. ఒకానొక కాలమందు అరవదిశాల్లు కళలతోనూ, సర్వసంపదలతోనూ అఖండమైన విజ్ఞానముతోనూ తులతూగినజాతి మనది. ఆంధ్రబుధులు గ్రాసిపెట్టిన ధర్మసూత్రములు, వ్యాకరణజ్యోతిషాది శాస్త్రములు, నాట్య శిల్పశాస్త్రములు, ప్రపంచమున కంతకును శాస్త్రగ్రంథపెట్టినవి. ఖండాంతరాలల్లో జావా మొదలైన ద్వీపాంతరాలల్లో వ్యాపారాలుచేయించి, రాజ్యాలు స్థాపించి మత ప్రచారం గావించారు. ఇటు మగధ మహారాష్ట్ర దేశములవరకును అటు తంజావూరువరకును రాజ్యములను జయించినారు. ప్రపంచ విక్రముడైన విక్రమార్కుని ఆంధ్రుల శకపురుషుడైన శాలివాహనుడు జయించినాడంటేనే, హిందూదేశమంతలోకి దుర్భేద్యమైన కొండదుర్గములు రెడ్డి యాదవరాజులు నిర్మించినారంటేను, హిందూ దేశాన్నంతా పరపరచుకొనిన మొగలాయీ సైన్యములను ఆంధ్రదేశములో అడుగుపెట్టనియ్యక ఆంధ్రరాజులు అడ్డుపడినారంటేను, ఆంధ్రవిజ్ఞాన నిధులలో ఆశీముత్యాలు నవరత్నాల రాసులుపోసి అమ్మినారంటేను, మానవాతీతమైన దివ్యశిల్పమున ఆమరావతి అజంతాగుహల యందాంధ్రులు కుమ్మరించినారంటేను, ఆంధ్రుల బుద్ధి నైపుణ్యము, పౌరుషము, దేశభక్తి దేశసంపదలు కిల్లదెవుచున్నవి.

మన మహిళారత్నములు

ఈ ఆంధ్రజాతిని ఇంత ప్రజ్ఞావంతముగా జేసిన ప్రతిష్ఠ ఆంధ్రవీర నారీమణులదైనకే యున్నది. జాతిని సృష్టించువారు మాతలే యనునట్లు ఏజాతి యాన్నత్యముగాని మహాపురుషుల మహాత్మ్యముగాని వారి తల్లులదైననే యాధారపడియుండుట నిశ్చయమైన విషయమే. మన రుద్రమదేవి నాగమాంబాది వీరవనితలు రాజ్యాంగములను మంత్రాంగములను సరిచేసి శత్రురాజుల సమయింపజేసినారంటేను, తమ భర్తలకును, తమ పుత్రులకును ఖడ్గములిచ్చి కదనములకు బంపినారంటేను, దేవాలయములను నిర్మించి తత్కార్యములను త్రవ్వించి విద్యాలయములను స్థాపించి ఆంధ్ర సంస్కృతిని కాపాడినారంటేను, మన వీరనారీమణుల ప్రతిభ వెల్లడి యగుచున్నది. నేడుగూడా స్త్రీలచే పరిపాలింపబడుచున్న గద్వాల, వనపర్తి, పాపన్నపేట, జటప్రోలు, గోపాలపేట, అమరచింతవంటి మన సంస్థానములయందును, తిరువాంకూరువంటి రాజ్యములయందునుగూడ ఎంతటివో సామర్థ్యము చూపుచున్న సంగతి మీ దృష్టికి తెచ్చుచున్నాను. మరియు శ్రీ గద్వాల మహారాణీవారు తమ సంస్థానమున ప్రసకశాలల నిర్మించియు అనేక సంస్థలకు విరాళములిచ్చియు ఇతర మహారాణీల కాదర్శప్రాయురాలగు భారత స్త్రీకు ప్రాతఃస్మరణీయురాలనుకై యున్నారు.

నాడేగారు నేడుగూడ మన ఆంధ్రులు పరిపాలనాధ్వరంలోనూ ప్రతి కార్యములలోనూ దేశసేవలలోనూ వాఙ్మయ సేవలలోనూ గూడా తీసికంటి నామగ్రాహ్యం చూపి భారతీయ ప్రతిష్ఠాభివర్ధనకు మూలస్థంభములవలె నొప్పుచూ ఖండాంతర ఖ్యాతినిగూడ గడించుచున్నారు.

నేటి స్థితి

గతచరిత్ర అట్లా వున్నా నేడుమాత్రం భారతి స్త్రీలు ప్రపంచంలోని నారీజాతులందరికన్నా హీనాతిహీనదశకు దిగజారుచున్నారని మనకు తెలుసును. ఇప్పుడు మన జాతిలో తేజం లేదు, ఆరోగ్యం లేదు, విద్య లేదు, ప్రాచీన విజ్ఞానం మరచిపోయినాము, ఆధునిక విజ్ఞానం నేర్చుకోలేదు.

పోవాలి జాతిలోనుంచి ఈ నిస్సత్తువ పోవాలి. స్త్రీలలోకానికి నవశక్తి నూతనోత్సాహం రావాలి. ప్రపంచంలో ప్రతి పురుషునికి అనేకవిధాల్లో అంటూయి దేశసేవ సంఘసేవ కీర్తికాంక్ష, అధికారాకాంక్ష, రాజభక్తి, భాషాసేవ మొదలైనవి. కాని మన స్త్రీలకందరికి ఒక్క ఆకర్షణ మాత్రం మిగిలి వుంటుంది. నిద్రించుట అట్లా కాదు, స్త్రీలు గూడా పెక్కు ఆదర్శాలతో జీవించాలి. తమకోసం కాక తమ జాతికోసం తమ దేశంకోసం జీవించాలి.

మన కనీసపు అవసరములు

మనకు ప్రపంచములోని నానాదేశములతో పాటుగాకున్న మాకు మనప్రక్కన నేయున్న బ్రిటిషు భారతస్త్రీలకున్న పౌరహక్కులైన వెంటనే గావాలి. వీరికొరకు ముందుగా వివాహ సంస్కార శాసనముకూడ కావాలి. దీనిలో మన వివాహపద్ధతిలోని ఒక్కొక్క దురాచారమును కొక్కొక్క శాసనము గాక అన్నింటికి కలిపి ఒకే శాసనమును చేయించాలి. దీనిలోనే వధూవరుల వయోనిర్ణయము, కన్యావరులకు నృష్టవివాహాలు నిషేధము, వివాహపరిచ్ఛేదనావసరము, వివాహపు కనీసపు వ్యయనిర్ణయము మొదలైనవన్నీ వివరించు ప్రత్యేక నిబంధనలతో ఈ శాసనంలో వుండాలి.

మన రాష్ట్రములో గత పదునేను 20 సంవత్సరములనుంచి స్త్రీలు చేయుచున్న ఆందోళనను గమనించి ఇతర దేశములలోని, మన చుట్టుప్రక్కల రాష్ట్రములలోని శాసనములను పరిశీలించి వెంటనే స్త్రీలకు స్వేచ్ఛగల పురుషులతో సమాన వారసత్వపు నిచ్చు శాసనమును మన ప్రభుత్వమువారు ప్రసాదింపవలెను.

పౌరసత్వపు హక్కులు

ఈ పౌరసత్వపు అధికారముల కొరకు గూడ మన రాష్ట్రమున కొంతకాలమునుండి ఆందోళనము జరుగుచున్నది.

ప్రపంచములోని అన్ని దేశాలలోను స్త్రీలు పరిపాలనాచక్రంలో భాగస్వామినులై బుద్ధిరీతిమీదను పురుషులకేమాత్రము తీసిపోరను విషయమును చెన్నోళ్ల చాటిన సంగతి గమనించి మనరాష్ట్రములోని స్త్రీలందరికి పౌరసత్వపుహక్కులను ప్రసాదించగలరని నమ్ముచున్నాను. మరియు మనరాష్ట్రమునం దింతలో కొన్ని సంస్కరణములను ప్రవేశపెట్ట నెంచుచున్నట్లు విచుచున్నాము గనుక ప్రకాశవంతమైన నూతన రాజ్యాంగమునందు స్త్రీలకుగూడ తగినస్థానమునిచ్చు సమయము ప్రభుత్వమువారు లోచించరు గాక.

శ్రీ రాజబహదరు వెంకటరామరెడ్డిగారు

రాజబహదరు వెంకటరామారెడ్డిగారి సుహృద్భావధారికి తమ సలహాలనిచ్చుచు ఈ పన్యాసించిరి. స్త్రీవిద్య పెంపొందించి స్త్రీలను ప్రస్తుత పరిస్థితులలో దేశరక్షణకు సిద్ధమగునట్లు చేయవలయు ననియు, బాల్యవివాహాలు పోవాలనియు, మద్యపానం యాద భర్తృ అనుమబ్బు అరికట్టబడాలని, తమలు మన్నను పనులు సరిగా చూస్తేనే మన ఆరోగ్యం బాగుంటుందని స్త్రీ సభ్యులెక్కువనుట్లు మహిళాసభవారు పాటుపడవలెనని హెచ్చరించిరి.

ప్రసిద్ధమగు సభలో పాల్గొనుచున్న భోజనవలంబించు శ్రీ రాణి ఆలిమేలు మంగతాయారమ్మగారిని అభినందించిరి. అధ్యక్షురాలిని మెచ్చుకొనుచు మిగతా మహిళలు కూడ వారివలె ముందుకు రావలెనని.

శ్రీమతి సరోజనిదేవిగారి సందేశము

శ్రీమతి సరోజనీదేవిగారు సందేశము పంపిరి. వారి సందేశములో "సీతాకుమారిగారి అధ్యక్షతక్రింద మహిళాసభోత్సవ జయప్రదముగా జరుగ కోరుచున్నానని యు, ఆంధ్రులు మహాపురాతనమును గొప్పదైన సంస్కృతికలవారనియు, ఆంధ్ర స్త్రీలు రాణులుగను, కవులుగను, వీరవనితలుగను పనికెక్కినవారనియు, హైదరాబాదు ఆంధ్ర స్త్రీలు పూర్వుల గౌరవప్రతిష్ఠల నిలబెట్టదరని ఆశించుచున్నానని చెప్పిరి.

ప్రపంచయుద్ధానికి సంబంధించిన బుద్ధిమత్తతో నేటి సమావేశము ముగిసినది.

(స్వ. వి.)

గన్నవరం లాంచీలు వ్యవసాయదుకూలి సంఘం

విజయవాడ, మే 24:— పై సంఘపక్షమున మొన్నటివరకు పనిచేసిన రాజీనామా అధ్యక్షులగు శ్రీ నాల అప్పయ్యగారిని అధ్యక్షులుగను శ్రీ నాల ఆదినారాయణగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి. (ఇ. పి.)

గృహపరిశ్రమలకు వేరు పొందిన కడపమండలం

కడప రాయలసీమసభలో అధ్యక్షుని ప్రసంగం

పెద్దమూరు, మే 26:— పెద్దమూరులో జరిగిన కడపమండల రాయలసీమ మహాసభకు అధ్యక్షత వహించిన డా॥ సంజీవరాయశర్మగారు రాసికిన అధ్యక్షోపన్యాసములోని ముఖ్యభాగము క్రింద ప్రకటింపబడినవి:—

ఖనిజములు

పులివెందులలోని రాతివార గనులు, కడపలోని సున్నరాళ్ల గనులు మున్నగువానిచే ఒప్పిన మన మండలమునకు సర్వదా కొటకము దాపరించియుండుటకు మనవారి సోమరితనమే కారణమని చెప్పవలసియున్నది. కలప విశేషముగా లభించు అడవులుకూడ మనజిల్లాలో కలవు. ముద్దనూరు ప్రాంతమున కిరసనాయిల్ గనులు తేలుచని కొందరు పరిశోధకులు మున్నొకప్రయత్నము అభిప్రాయమును వెలిబుచ్చియుండిరి. కాన్ని కొండ ప్రదేశములయందు ఇనుము కూడ లభించునని చెప్పుటకు సాధ్యమున్నది. వంటచెరుకు సమృద్ధిగా నొరకగల ప్రదేశములనే అది యుండుటంబట్టి ఇనుము ఫ్యాక్టరీలు పెట్టుటకు అవకాశములు కలవని చెప్పవలెను. కార్యదీక్షు పట్టుదల మనకు కరువనుటచే ఆరంభోత్సాహమును మాత్రము చూపి అవల మడమకొనుచున్నాము. ముందంజ వేయు ఉత్సాహము కొరవడిన మనమండలవాసులీ యధోగతిపాలైరన్న యేమాత్రము వింత లేదు.

గృహపరిశ్రమలు

అనాదిగా రాట్నపరిశ్రమ మన నల్లమందుగు పేర్గాంచి యుండెను. మృదుమధురమైన రాట్నగానము మన ఇండ్ల వినవచ్చునంతకాలము పాడిపంటలు సమృద్ధిగా నుండినవి. చౌకబట్టలు మార్కెట్టునందు విక్రయింపబడుటచే రాట్నములు అటకలకెక్కెను. నూలు వెలలు అయిరతలు హెచ్చుటచే మరల రాట్నగానము ప్రతి యింటను కర్ణపర్వముగా వినవచ్చుచున్నది. రాట్నపరిశ్రమకాక కాగితపు పరిశ్రమ మన జిల్లాలో అనేకతావుల వెలసియుండినది. ప్రొద్దుటూరు సమీపమునందు రామేశ్వరము, చీపాడు గ్రామాదులయందును, కడపయందును మరికొన్ని ప్రదేశములలోనగుతుకు కాగితము గృహపరిశ్రమలద్వారా తయారగుచుండెను. సరసమగు ధరలకు కాగితము బజారులో దొరుకుటచే కాగితము చేయుట మానియుండిరి. నేడు మరల మన మండలమం దవ్వటచ్చట కాగితము తయారుచేయుచున్నారు. ప్రభుత్వమువారు కూడా ఈ పరిశ్రమ సభివృద్ధి పరచుటకై తనుమైన ప్రోత్సాహ మిచ్చుచున్నారు బచ్చనపొమ్ములు విరిగి ప్రొద్దుటూరువందు చేయబడుచుండినవి. నే డవి కానరావు. గృహపరిశ్రమల మూలకముగా గృహోపకరణముల నన్నిటిని వస్త్రములను తయారు చేయుచుండుట మన కొకతయు లాభకారి. గృహపరిశ్రమలే మన మండలముయొక్క అర్థికాభివృద్ధికి తోడ్పడజాలునని చెప్పవలసియున్నది.

చేనేత పరిశ్రమ

చేనేతపరిశ్రమకు పేర్గాంచినది కడపమండలము. దాదాపు పాతికసంవత్సరములనుండి ప్రొద్దుటూరు చీరలు ఒక్క భారతదేశమందేకాక అనేక విదేశములయందు కూడ సేర్వడినియుండుట బహుశా అందరెరుంగరు. ప్రొద్దుటూరు చీరెలయొక్క ప్రాశస్త్యము విదేశీయులే హెచ్చుగా ప్రశంసించుచున్నారని తెలియుచున్నది. ప్రొద్దుటూరు చేనేగాండ్రు కడు సున్నితమైన బట్టలను నేయుటలో మొనగాండ్రు. దాదాపు వంద సంవత్సరములుగా పుల్లంపేటధోవతులు జగద్విఖ్యములు సుప్రసిద్ధములైయున్నవి. నూరవ నెంబర్ నూలుతో బట్టలు నేయుటకు ఎక్కువ ప్రసిద్ధిగాంచినవారు పుల్లంపేట చేతగాండ్రు. ముంకను కొన్ని తావుల చేనేతవస్త్రములు చీరెలు తయారగుచున్నవి. జంబులమడుగులో చేనేత చీరెలు హెచ్చుగా తయారగుచున్నవి. నార్తనులు చేనేతచీరెల వ్యాపారమున నతిశయించియున్నారు. ఇంతేగాక మన మండలములో అఖిలాంధ్ర ప్రఖ్యాతి గాంచిన వైద్యులు కవులు మహర్షులు వెలసియుండిరి.

ఆంధ్రరాష్ట్రము

రాష్ట్రవాదుల ఆంధ్రులతో కలిగి చాలకాలమైనది. నేటి కిది తలతిక్క వ్యాపారముగా పరిణమించు చుండుట విషాదకరముగ నున్నది. మొదటి నుండి రాయలసీమ వాసులము రాష్ట్రము ప్రత్యేకించుట ఒప్పినమే కాని ప్రకృత పరిస్థితులలో ఆర్థికముగ మే మభివృద్ధి గాంచి తిక్కన పల్లలవారితో సరిసమానస్థితి నంగీకరించినమే తప్ప ఆంధ్ర రాష్ట్రము వల దనుచున్నారము.

పత్రిక అవసరము

రాయలసీమ వాంఛలను తోడ్కొని రాయలసీమయందు నలిచియున్న ఏ కొన్ని పత్రికలైన ప్రచారము చేయుచున్నవి. అన్నదియు కౌనరాదు. రాయలసీమ వాంఛలను బాహాటముగా వల్లడించు ఒక ప్రత్యేక పత్రిక రాయలసీమయందొక్కటో రెండొప్పుడు ముఖ్యావసరమై యున్నది. ఇప్పటికిని నిలిచియున్న పత్రికలలో నొకదానిని ప్రోత్సహించి ఎదుగుట ముంచిది.

ఉప్పులూరు రైలుస్టేషను కేసు

ముద్దాయిల విడుదల

బెజవాడ, మే 27:— "ఈకేసులో ముద్దాయిలుగా చేర్పబడిన వారిలో కక్కగున్నకూడా వారిమీదమోపబడిన కక్కసేరమునకూడా చేయలేదన్న గట్టి నమ్మకం నాకు కలిగింది కనుక వీరి నందరినీకూడా వెంటనే వదలివేయవలెను" అని ఉప్పులూరు రైలుస్టేషనును తనులబెట్టారనిన్ని రైలుపట్టాలను తీసేశారనిన్ని పోలీసువారు కొంతమందిమీద తీసుకొనివచ్చిన కేసును విచారణచేసిన బెజవాడ మెయింటు మేజస్ట్రేటు ఆర్. పి. కపూర్‌గారు ఈవాళ తుత్తరవు చేశారు.

తీర్పు వివరాలు

ఈకేసులో ఫిర్యాదీలపక్షమున సాక్ష్యం చెప్పినవారి సంఖ్య మిక్కిలి తక్కువగా నేవుంది. వారు చెలిపినసంగతులవల్ల ముద్దాయిలు యీ నేరాలను చేసినట్లు నమ్మడానికి శేషమైనా ఆధారం లభించలేదు. ఇది అర్థిసెన్సు కేసు గనుక న్యాయశాస్త్ర సంబంధమైన నిబంధనలను వేటినికూడా మేజస్ట్రేటులు అనుసరించుచక్కర లేదన్న వాదం యెంతమాత్రం సరియైనదికాదు. ఇటువంటికేసులలోనే మేజస్ట్రేటులు మరింత అధికమైన బాధ్యతను వహించవలెను. లేకపోతే కేవలం నిరపరాధులైనవారే నిష్కారణంగా చెరసాలలలో పడివుండవలసి వస్తుంది. ఈ నేరాలను వారు చేయలేదు సరికదా ఈ నేరాలసంగతే వారికి తెలియదు." అని కపూర్‌గారు తీర్పులో వ్రాశారు. (స్వ. వి.)

పడవలోని ధాన్యపుబస్తాల దోపిడి

ఈతముక్కలలో 112 మంది అరెస్టు

ఒంగోలు, మే 24:— ఈ తాలూకా యీతముక్కల గ్రామములో, 20 వ తేదీన మాలమాదిగలు కలసి ఒకబియ్యపు పడవను దోచికొనినట్లు, వర్తమానము రాగానే, సర్కిల్ యిన్స్పెక్టరు కమాల్ అహమద్ సాహెబుగారు అచ్చటకు వెళ్లిరి.

ఈతముక్కల గ్రామమునకు సమీపమునగానున్న బకింగుహామ్‌కాలువలో, సవరగ్రామమునకు చెందిన, మాలమాదిగలు పడవలోనున్న 84 బస్తాల బియ్యమునకుగాను, 28 బస్తాలు దోపిడిచేసినట్లు తెలియుచున్నది.

ఒంగోలునుంచి సర్కిల్ యిన్స్పెక్టరుగారు, పోలీసుసిబ్బందితోగూడ వెళ్లి 112 మంది మాలమాదిగలను అరెస్టుచేసి, సగము కట్టుపైగా, దోపిడిచేయబడిన ధాన్యమును స్వాధీనము చేసుకొనిరి.

అరెస్టుచేయబడినవారిని మేజస్ట్రేటుగారి ఎదుట హాజరుపెట్టి, ముద్దాయిలను అందరిని మేజస్ట్రేటుగారు జామీనుమీద విడుదల చేసిరి. (స్వ. వి.)

బంజరుభూమి సాగు

సబుకలెక్టరు వద్దకు నర్సాపురం రైతుల రాయబారం

నర్సాపురం, మే 25:— నిన్నటిరోజున జిల్లారైతుసంఘ అధ్యక్షులు శ్రీ పేటేటి వెంకటరత్నం, నర్సాపురం తాలూకాఅధ్యక్షులు శ్రీ ఉద్దరాజు సూర్యపరాజు, కార్యదర్శి చిలుకూరి సుబ్బారావుగార్లు నర్సాపురం సబ్‌కలక్టరు శ్రీ పి. యం. నాయక్ ఐ. సి. యస్. గారిని సందర్శించిరి. లింగనబోయినచర్ల రైతులకు వర్షమెంటు భూములను సాగుచేయుటకు అనుమతి యిప్పించవలసినదిగాను, లక్ష్మణేశ్వరం శివారు సారవలో నున్న బంజరుభూమి పేదరైతులకు సాగుచేయుటకు అనుమతి యిప్పించవలసినదిగాను కోరిరి. అంగుపై సబ్‌కలక్టరుగారు పేదరైతులకే భూములను యిచ్చేట్లు చూచెదమని చెప్పెను.

తణుకు తాలూకాలో పేలిమ్నులో సాగుకు లాయికయిన మెరకభూమిని పల్లపు సాగుచేయుటకు అనుమతి యిప్పించవలసినదనగా కోరిరి. ఈ విషయమై పి. డబ్లియు వారికి వ్రాసెదనని కలక్టరుగారు చెప్పిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవరంలో అగ్నిప్రమాదం

రాజమండ్రి, మే 25:— నిన్నటి సాయంకాలము 6 గంటలకు దానవుల నరఖుపుద్దర సుమారు 150 ఇళ్లు పూగ సరాసరి ప్రతి కాబడినవి. దీనివలన ద్రవ్యనష్టము స్వల్పమైనప్పటికి కూలీలంతయు బాలనష్టపోయి కట్టుబట్టలతో బయటపడిరి. గ్రామములోని కమ్యూనిస్టు వాలంటీర్లు, ఎ. ఆర్. పి. వారు రక్షణ చర్యలు చేపట్టియుండుట బాల తోడ్పడిరి. ప్రొవిజన్ డిపో మెంబరు ఈ గృహములు కాలిపోయి దిక్కుతేలకుండి యున్న కూలివాళ్లకు కమ్యూనిస్టు వాలంటీర్ల సహాయముతో మూడుపూటలు భోజన ఏర్పాటు గావించిరి. (స్వ. వి.)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 27:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
కొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	90-8-0	92-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాకులేదు	
ఎక్సు పెల్లరీ	180-0-0	
తెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	18-0-9	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	225-0-0	

చక్కెర

కాన్పూరు 42-9-3 44-14-0

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, మే 26:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బౌన్సు బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తురేకులు

లండను, మే 26:—

	వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¾	261¾
మలాంచేసిన డోరియా రేకులు (యఫ్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅝	25⅝

లండను మారకము

లండను, మే 26:—

తంతెమీద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03⅛	4.03⅛
,, మాడ్రిడ్	40.8	40.8
,, మాంట్రీల్	4.43/4.47	4.43/4.47
,, బరకా	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (సు)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

లండన్, మే 26:—

	వెనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను 1-కి	మే -	జూన
,, ,,	22-10-0	22-10-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	38-10-0	38-10-0
అవిశెగింజలు కలకత్తా టన్ను 1-కి		
,, ,,	82-15-0	82-15-0
కుసుమగింజలు ,,	84-0-0	84-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	40-0-0	40-0-0
,, కలకత్తా	40-0-0	40-0-0
కోరమాండలు వేరుసెనగపప్పు		
మరతో బలిచింది టన్ను 1-కి		
పశ్చిమ కోస్తాసరకు పౌ	43-0-0	43-0-0
తూర్పుకోస్తాసరకు పౌ	42-10-0	42-10-0

అవిశెనూనె లండన్ మార్కెటు

అవిశెనూనె (చమురుమాత్రం) (లండన్ హండ్రెడ్ వెయిటు) 46/6 46/6

ఉచితము

నెలకు రూ. 775/-లు గణింపుకోండి

నెలకు రూ. 775/-లు గణింపుకోవాలనే కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి. 6 నులల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జులు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు కాంపులుగా కంపబడును. ఉచితం—ఆదివారాలు, ఎలక్షనరులు మరి శ్వాలలో ఉచితం. వెంటనే వ్రాయండి. A(2-85)

THE ALLIED TRADERS,
(A. P.) P.B. 251, Lahore.

నిడదవోలు పాఠకులకు మనవి

నిడదవోలు మరియు పరిసర గ్రామాలలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ తాడిమేటి కోదండ పాణిగారి స్థానే, శ్రీ కె. వి. వెన్నకేశవయ్యగారిని 24-5-48 నుండి మా న్యాయవెండరుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అనుభవహోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతివైద్యకళాశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 3/- లదీ ప్రతులు మాత్రమే మిగలవు.

N. B. కాగితము ధర పెరుగుటచే యుద్ధానంతరము వరకు తిరిగి ముద్రించబడవు.

హోమియోపతి మెడికల్ హాల్, కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నం జిల్లా.

జాతికి పౌరుషప్రతిభలు కావాలంటే

బలము వుండాలి.
జాతి నిస్తేజమయితే
జాతీయత వుండదు
జీవము వుండదు.
భారతీయులు
బలము పౌరుష ప్రతిభలు
గడించాలి.
అందరికీ సహజముగా బలము వుండదు.
అట్టివారు 'అమృత' సేవించకతప్పదు.
'అమృత' బలమునకు ఆరోగ్యానికి
ఉత్సాహజీవనమునకు పెట్టినదిపేరు.
ఆరోగ్యానికి బలానికి
అమృత.

కేసరికుటీరం లిమిటెడ్ - మద్రాసు.



ఆగ్రాపట్టణములో జమునాతీరమున
తాజమహల్

జమునా నిర్మల శీతలోదకములో, అత్యధిక నిపుణత్వముతో శిల్పకల్పితమై, సొగసుతో నొప్పారు. ఈ పురాతన గోరీ ప్రతిబింబించుటను గాంచుట అత్యంత సంతోషదాయకము.



హమామ్ సబ్బు యొక్క సుగంధాకారమును గమనించుచు వుడు. దాని నురుపు వందు మార్పు ఏమాత్రము లేదు.

చల్లని హాయినిచ్చు హమామ్ సబ్బు యొక్క సరుసుతో స్నానమాచరించుట గూడ ముదదాయకము.

హమామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

టాంకో సేల్స్ డిపార్టుమెంటు
మద్రాసు - పిండ్రాలాడు.

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్., కాకినాడ - గోదావరి.

భారత స్వాతంత్ర్యము

అంతర్జాతీయాంగీకారమున్నకై కౌన్సిలు

లండన్, మే 26:—

నేడు కోవ, ఎన్. పి. గారి అధ్యక్షతను జరిగినసభలో భారతదేశ స్వాతంత్ర్యమును ప్రపంచమునందలి అన్ని దేశములచే నంగీకరింప జేయుట కొక సంఘ మేర్పరుచుటకు నిశ్చయింపబడెను. ఈసంఘములో పార్లమెంటు సభ్యులను కోవ్, మెస్సర్, రిస్డేవిస్, ఆర్. ఆర్. స్టోక్సు, సిల్వర్‌మాన్, గారలను ప్రొఫెసర్ జార్జి కాట్లిన్, సీలు, డి. ముజందారు, ఎం. జరీఫ్ ఏ. ఎమ్. బోసుగారలను చేరిరి. త్వరలో భారత స్వాతంత్ర్యమును ప్రపంచ దేశములు అంగీకరించునట్లు చేయుటకు గాను అమెరికా సంయుక్త రాష్ట్రాల కాంగ్రెసుసభ్యులతో సంప్రదింపులు జరుపుటకు ఈ సంఘము వారు సంకల్పించుచున్నారు.

బర్మాపై విమానదాడులు

న్యూఢిల్లీ, మే 26:—

మిత్రమండలి ప్రకటన:—

"బర్మాలో చిండ్విన్ జిల్లాలో బ్రిటిషు విమానములు చాలాసార్లు క్రిందకువచ్చి సూటిగా బాంబులు వేసెను. అరకానులో బూతిడాంగుదగ్గర శత్రుస్థావరముల మీద బాంబులు పడినవి. ఒక జపాను బాంబరు విమానమును కొట్టినపుడు దానిలో పెట్రోలంతయు బ్రిటిషు ఫైటరుపై చిందెను.

ఇటలీలో సమ్మెల నిషేధము

రోము, మే 26:—

కార్మికులు యజమానులు కలసి వెంటనే సమ్మెలను అంతముందించవలెనని ఇటాలియను మంత్రి ఉత్తరువు చేసెనని ఇటాలియను రేడియో వెల్లడించెను.

"ఫాసిస్టుపద్ధతులప్రకారము న్యాయమను అమలు జరుగకుండ అడ్డుపడువారు ఫాసిస్టు పార్టీలో నుండ తగరు. అట్టివారు నిదాక్షిణ్యులు" అని మంత్రిగారు వెలువరచిన ప్రకటనలో కలదు.

మెన్సో నవర్నమెంటు రిజిష్టర్డు. ఋతుస్రావం కారణంవల్ల నలిపివేయబడినా, 6 గంటలలోనరిచేస్తుంది. ఖరీదురు 2/8. ఇ.పి.11 అ. ఇంక్లుసులో త్రాయుడు. విదేశములకు వి.పి.పి. అంగీకరింపబడును
Dr. U. N. CHAKRAVORTY, (A P, 1)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, యెస్‌ప్లనేడ్, మద్రాసు
హరి అండ్ సన్సు, 93 సైదాపేటదారు, మద్రాసు

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టపొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-52)

FEDERAL (INDIA) CIGARETTS MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

బహిష్టు తిరిగి ప్రారంభమౌతుంది. సులభంగా (రిజిష్టర్డు) ఒక్కరోజులో బహిష్టును రక్షించును, ఎంతకాలంక్రితం నిల్చినా ఫర్వాలేదు. గర్భధారణకి నిశ్చయమైన రుచి. రూ. 2-8-0. జాబులు ఇంగ్లీషులో వ్రాయగలరు.
Dr. B K. BHADURY, Sirajganj. (Bengal) B A. R.

రూ 60,000 ల ఆభరణాలు యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు ఆందరికి తెలియుటకు ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు ఒకజత చెవిపోగులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక కాంపిలు సెట్టును యీతద్దింపు తీసివేయక మునుపే వ్రాసుకొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మ గల క్వాటలాగు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

"లివరైన్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారి అరెస్టు

పంజాబు అసెంబ్లి సభ్యురాలకు శిక్ష

అలహాబాదు, మే 26:—

ఆల్మోరాజిల్లాలోవున్న ఆర్. యస్. పండిటు తాలూకా ఖాళీ ఎస్టేటులోనే శ్రీమతులు విజయలక్ష్మి, ఇందిరాగార్లు వుండవలెనని అధికారులుచేసిన వుత్తరువుప్రకారము తాము ఆ ఎస్టేటులో వుండజాలమని వీరిద్దరున్ను యీమధ్యనే అధికారులకు తెలియజేశారు. శ్రీమతి యిందిరగారికి జబ్బుగా వున్నందున ఆమెను స్వర్గీయకమలానెహ్రూ వైద్యశాలలో చేర్చారు.

శ్రీమతి విజయలక్ష్మిగారు అలహాబాదులో ఆనందభవనంలోవున్నారు. ఖాళీ ఎస్టేటులో వుండజాలనని శ్రీమతివిజయలక్ష్మిగారువ్రాసినందున అలహాబాదునగరపోలీసు డిప్యూటీసూపరింటెండెంటు ఖాను సాహెబు శబ్దులు రక్షీనుఖానుగారు యీవాళ స్వయంగా ఆనందభవనమునకు వచ్చి అరెస్టు వారంటును ఆమెకు అందజేశారు. ఈ ఆఫీసరు విజయలక్ష్మిగారిని తానే నయినిటాలు సెంట్రలు జయిలుకు తీసుకుని వెళ్ళాడు.

శ్రీమతి శన్నోదేవిగారికి శిక్ష

లాహోరు, మే 26:—

పంజాబు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ సభ్యులలో వకరైన శ్రీమతి శన్నోదేవిగారిని యిదివరకే డి. ఆర్. చట్టం 26 వ నిబంధనక్రింద నెరసాలలో సెక్యూరిటీఖైదీగా వుంచారు. ఈమెను అరెస్టు చేయడానికి పూర్వం గవర్నరు యీమెకు పంపిన వుత్తరువును యీమె తిరస్కరించి ఒక సభలో మాట్లాడిందని యీమెమీద యిపుడు కేసు చేశారు. లాహోరు మేజస్ట్రేటు యీవాళ యీమెకు ఆరునెలలు విడిఖైదు వేశాడు.

లాహోరులో వకవిద్యార్థికి శిక్ష

లాహోరులో ఎస్. కే. కాలేజీ విద్యార్థియైన శ్యామలాలు అనే యువకునివద్ద అక్రమమైన పోస్టరు దొరికింది. పోలీసువారితనిమీద కేసు చేశారు. అతనికి మేజస్ట్రేటు ఆరునెలలు కఠినశిక్ష వేశాడు.

రాజకీయఖైదీల విడుదల

అహమదాబాదు, మే 26:—

అహమదాబాదు నెరసాలలోవున్న ఖైదీలలో 50 మందిని యీవాళ వదిలేశారు.

ఒకవిద్యార్థి విడుదల

లక్నో, మే 26:—

లక్నోలో డి. ఏ. వి. కాలేజీలో చదువుతూవున్న హరీశచందుఅనే విద్యార్థి 1942 ఆగస్టులో ఒక పట్టికు ఎయిరు రెయిడు షెల్టరుకు అమర్చబడిన పేరును తెలిపే బల్లను (సైను బోర్డు) తీసుకొనిపోయాడని పోలీసువారతనిమీద హాజరుతుగంజి మేజస్ట్రేటుకోర్టులో కేసుచేశారు. ఈ విద్యార్థికి 15 యేళ్లు మాత్రమే వున్నాయి. మేజస్ట్రేటు యితనికి మూడునెలలు కఠినశిక్షను, 50 రూపాయిలు జుర్మానాను, వేశాడు. ఇతడు లక్నోజిల్లా మేజస్ట్రేటు కోర్టులో అపీలుచేశాడు. ఇతనిని వెంటనే వదలివేయవలెనని జిల్లామేజస్ట్రేటు వుత్తరువు చేశాడు. ఖైదు శిక్షను జుర్మానాను కూడా రద్దుచేశాడు.

కృష్ణమురాయిగారి విడుదల - ఇంటరును వెంటు

ఢిల్లీ, మే 26:—

కృష్ణ మురాయిగారిని నిన్న సాయంకాలం ఢిల్లీజిల్లా జెయిలునుంచి వదిలేశారు. కృష్ణమురాయిగారు ఢిల్లీపరిహద్దులనుదాటి పోగూడదు. గోజుకు మూడుసారులు ఢిల్లీ పోలీసుస్టేషనుకు వెళ్లి అక్కడి అధికారికి కనబడుతూ వుండవలెను. అనే నోటీసును జెయిలు గేటువద్దనే పోలీసువారు కృష్ణమురారీయిగారికి అందజేశారు.

పరారీయైనవారికి శిక్ష

సూరతు, మే 20:—

సూరతుజిల్లాలో చోప్రీతాలూకాలో యిద్దరు మనుష్యులు పరారీ అయినారు. ఇటీవల పోలీసువారు వీరిద్దరిని అరెస్టుచేసి వీరిమీద కేసుచేశారు. సూరత్‌లో మేజిస్ట్రేటు వీరిద్దరికిన్ని చెరి 8 నెలలు కఠినశిక్షలు చెరి 200 రూపాయలు జుర్మానాను, జుర్మానా చెల్లించకపోతే మరి నాలుగునెలలు కఠినశిక్షను వేశాడు. (అ. ప్రె)

పోలీసు సూపరింటెండెంటు అపీలులో తీర్పు

కలకత్తా, మే 26:—

బెంగాలులోని బరహంపురంలో 1942 సెప్టెంబరులో కొంతమంది సివిలుకోర్టులోకి వచ్చి అల్లరిచేశారు. అప్పుడు వారిలో కొందరిని పోలీసువారు అరెస్టుచేశారు. ఆ యువకులలో వకని పితంద్రిగైన సత్యగోపాలముఖర్జీదారుగారు అప్పుడు అక్కడ పోలీసు సూపరింటెండెంటు గావున్న ఆర్. సి. హోల్డ్రుగారి యింటికి వెళ్లి ఆ యువకుని జామీను మీద వదలవలెనని అడిగారు. అప్పుడు హోల్డ్రుగారు సత్యగోపాలుగారిని కొట్టారు. సత్యగోపాలుగారు మేజస్ట్రేటు కోర్టులో హోల్డ్రుగారిమీద పీ॥ కో॥ 355 సెక్షనుప్రకారం కేసుచేశారు. మేజస్ట్రేటు హోల్డ్రుగారికి 200 రూపాయలు జుర్మానా వేశాడు. హోల్డ్రుగారు సెషన్సులో సెషన్సుజడ్జి కోర్టులో అపీలుచేశారు. సెషన్సు జడ్జి కిండర్‌కోర్టు శిక్షను భాయపరిచాడు. హోల్డ్రుగారిప్పుడు కలకత్తా హైకోర్టులో అపీలుచేశారు. ఒక డివిజను బెంచివారి అపీలును విచారణచేస్తారు.

అరాజకోద్యమవంతునకు బందిపోటు

కరాచీ, మే 26:—

కరాచీ మారెయిటు రోడులోవున్న వకకోటీశ్వరుని యింటిలో గతనెల 28 వ తేదీ రాత్రి బందిపోటు జరిగింది దొంగలు 17,000 రూపాయిలను తీసుకొని పారిపోయారు. దొంగలు మొత్తం అయిదుమంది వీరిలో యిద్దరు రూపాయిలను తీసుకొని పారిపోయారు. తక్కిన మన్గురిని ప్రజలు పట్టుకొన్నారు. వారిలో వకడైన గంగూ అనేవాడు నాలుగవ సిటీ మేజస్ట్రేటుకోర్టులో నేరమును వప్పుకున్నాడు. ఈ కేసు విచారణ యీవాళ స్పెషలుకోర్టులో జరిగింది.

దొంగతనం ఉద్దేశం

నాలుగవ సిటీ మేజస్ట్రేటుకూడా యీవాళ స్పెషలుకోర్టులో సాక్ష్యమిచ్చాడు. ఈ మోటరు ముద్దాయిలో ఒకడైన గంగూప్రమాణం చేసి తెలిపిన సంగతుల నన్నిటిని స్పెషలుకోర్టులో యీ మేజస్ట్రేటు తెలియజేశాడు. కరాచీకాలేజీ హాస్టలులో గంగు అనే విద్యార్థి కున్ను పాల్చే అనే విద్యార్థియున్ను మందట యీ కుట్రపన్నారు. ఈ రోపిడిల్ల వచ్చే ధనముతో చెరరిస్టుపార్టీ వారు దౌర్జన్యకార్యాలను జరిపేందుకు వారికి పెట్టుబడిపెడుతూ వుండడానికి వీరిద్దరు నిశ్చయించారు. వీరిద్దరున్ను మరి ముగ్గురున్ను మొత్తం 5 గురు కలసి ఆరాత్రి ఆళోటీశ్వరుని యింటికి వెళ్ళారు. వీరికి 17000 రూపాయి. వీరు యింట్లోవున్నవారిమీద తుపాకులను కాల్చి పారిపోవడానికి ప్రయత్నించారు. ఇద్దరు ధనమును తీసుకొని పారిపోయారు గాని తక్కిన ముగ్గురున్ను ప్రజలకు కోరికిపోయారు అని గంగూ చెప్పాడని మేజస్ట్రేటు సాక్ష్యమిచ్చాడు. వీరు 5 గురున్ను కూడా యువకులే. 25 యేళ్ల కంటె హెచ్చు వయసు ఒకరికిన్నీ లేదు. 20 యేళ్లకు తక్కువ వయసు వారొక్కరుకూడా లేరు.

పోలీసువారు తన్ను బాధపెట్టినందున సిటీ మేజస్ట్రేటు కోర్టులో తా నాలుగు చెప్పామనగాని అతనిజంగాదని స్పెషలుకోర్టులో యీవాళ గంగు చెప్పాడు. తామందరమూ నిర్దోషులమే అని 5 గురు ముద్దాయిలున్ను కూడా స్పెషలుకోర్టులో చెప్పారు రేపు మళ్లీ విచారణ జరుగుతుంది.

అసెంబ్లీ బైఎలెక్షను

వోటర్లకు గద్దె రంగయ్య నాయుడుగారి విజ్ఞప్తి

మదరాసు, మే 27:—

భారత అసెంబ్లీలో స్వర్గీయ ఎస్. సత్యమూర్తిగారి స్థానానికి కాంగ్రెసు పార్టీవారి చేత అభ్యర్థిగా నిలవబడిన గద్దె రంగయ్య నాయుడుగారు వోటరులకు యీరీతిగా వకజ్ఞప్తిని ప్రకటించారు.

భారత అసెంబ్లీలో వకస్థానానికి జూను నెల 5 వ తేదీని ఎన్నిక జరుగుతుంది. కాంగ్రెసు ప్రతినిధిగా యీ స్థానానికి నన్ను నిలపడం నాకు గౌరవప్రదమె. దీనివల్ల నా బాధ్యతకూడా చాలా అధికమయింది. మిక్కిలి గొప్ప నాయకుడైన స్వర్గీయ సత్యమూర్తిగారి స్థానంలో నేను పనిచెయ్యడం సుఖమైనదని కాదన్న విషయం నాకు బాగా తెలిసేవుంది. ఈ స్థానానికి నిలపడానికి మరివకరు కనపడనందున నన్నుదీనికి నిలిపారు. నెరసాలలో వలవని నెలుపలను వున్న కాంగ్రెసు నాయకులఆజ్ఞకు బద్ధుడను కావడం నాకు ముఖ్యకర్తవ్యం గనక నేనీ స్థానానికి అభ్యర్థిగా నిలుచుటకు అంగీకరించాను.

ఈ ఎన్నికకు ప్రత్యేకప్రాముఖ్యతకూడా వుంది. గాంధిమహాత్ముడు మొదలైన నాయకులందరున్ను నెరసాలలో బంధించబడిన కాలంలోనే యీ ఎన్నిక జరుగుతున్నది. ఇప్పుడే కాంగ్రెసుకు అఖండవిజయం కలగవలెను. వోటరులందరున్ను కాంగ్రెసు అభ్యర్థినైన నాకే వోట్లను యిచ్చి నమ్మకాలు యిప్పుడుకూడా దేశంలో ప్రజలందరున్ను కాంగ్రెసు పార్టీమీద అత్యధికమైన విశ్వాసమును కలిగివున్నారన్న విషయం లోకానికి బాగా వెల్లడి అవుతుంది ఇంతకు పూర్వం మదరాసులో జరిగిన అన్ని యెన్నికలలోను వోటరులందరున్ను కాంగ్రెసు అభ్యర్థులకే తమ వోట్లన్నిటిని కూడా యిచ్చివున్నారు. కాంగ్రెసుఅభ్యర్థికి యియ్యబడిన ప్రతివోటున్ను భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యమునకు నిర్ధారణగా యియ్యబడిన వోటే అవుతుంది. ఈ వోట్లనిచ్చిన వారందరున్ను దొరతనంవారి రక్షణంకిస్తున్న కఠినవిధానమును పూర్తిగా రసించిన వారే అవుతారు.

మదరాసులో బియ్యము గిరాకి

మదరాసు, మే 27:—

మదరాసులో యీ వారము ప్రారంభము నుండి బియ్యము దొరకక ప్రజలు చాల అవస్థపడిరి. ప్రభుత్వమువారు త్రోత్తగ ఏర్పరచిన సరసపు గరకుకాణాలందు కూడ సరకు లేకుండెను. అందుచే కలెక్టరుగారు ఎమర్జెంసీ స్టోరునుండి 1000 టన్నుల పచ్చిబియ్యము విడదల చేసి ట్రిప్లికేను స్టోరు ద్వారా విక్రయింప జేసిరి.

నేడు పుడు కమిషనరు సాంటు బ్రౌను గారు కలెక్టరు భాస్కరరావునాయుడు గారితో సంప్రదించి, దుకాణాలకు సరకు పంపకము ఏర్పాటులను గావించిరి. మరి కొన్ని త్రోత్త చిల్లర వ్యాపారదుకాణాలకు లైసెన్సు యివ్వనున్నారు. బియ్యము, యితర కాయధాన్యములు ఎక్కువగ తెప్పించి, విక్రయింపజేయుటకు ప్రభుత్వంవారు చాలకృషి చేయుచున్నారు. కాని యింకను కొందరు పెద్ద వ్యాపారస్తులు భూభాగమందులు దాచుకొన్న సరకు విడుదలచేయ యిష్టపడనందున ప్రయత్నాలు అనుకున్నట్లు ఫలించకున్నవి.

అయినను ప్రభుత్వంవారు ఆహారధాన్యం ఉత్తర హిందూస్థానమునుండి తెప్పించుటకు ప్రయత్నంచేసిరి. శకటములు మిషములు గోధుమలు ముందుగ త్వరలో రానున్నవి. కావున గుంటకలలో యీసరకునకు గిడ్డంగులు యేర్పాటుచేయుటకుగాను స్కాటు బ్రౌనుగారు నేడు గుంటకలు పోవుచున్నారు. జులయిసరికి యీవూరులో బియ్యం గూర్చి ఎట్టి చిక్కులేకుండా సరఫరా జరుగగలదని ఎంచవచ్చును. ప్రస్తుతం ఉప్పుడుబియ్యం లభించుటలేదు. రవాణా సౌకర్యాలు లేకుండుటయే కారణమునియు, రవాణా యేర్పాటులు పూర్తికాగానే సరకు లభించుననియు తెలియుచున్నది.

నెల్లూరు నుండి కాయధాన్యాల ఎగుమతి

నెల్లూరు జిల్లానుండి వెలుపలకు కలెక్టరు అనుమతి లేనిది రాగులు, చోళ్లు, కంబులు, మినుములు, పెసలు, కందులు, ఉలవలు, శనగలు, వాటి పప్పులు ఎగుమతి చేయరాదని కలెక్టరుగారు ఉత్తరువు చేసిరి.

కె. యస్. రామస్వామిశాస్త్రి, ఎ. దొరస్వామి మొదల్యారు, యస్. వి. దొరస్వామి, సి. యం. రామచంద్రను, డి. రామలింగరెడ్డి, శ్రీమతి అరిబుదయనుగారు మదరాసు విశ్వవిద్యాయం అకడమికు కౌన్సిలుసభ్యులుగ ఎన్నుకొనబడిరి.

బళ్లారిజిల్లా మేజస్ట్రేటు పి ఎస్. విశ్వనాధయ్యరుగారు, స్పెషల్ క్రిమినలుకోర్టున ఆర్డినెన్సుప్రకారం స్పెషల్ మేజస్ట్రేటుగ నియమింపబడిరి.

లోకలుబోర్డుల నౌఖరుల సెలవలు అలవెన్సుల నిబంధనలు యీవారం గజిటులో ప్రకటించబడెను.

చంగల్పటుజిల్లాలో వంటచెఱకు కంట్రోలు అమలుజరిపి ధరలు నిర్ణయించి, ఆ ధరలకు మించి ఎవ్వరు విక్రయింపరాదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

జి నారాయణస్వామిచెట్టిగారు మదరాసు పిచ్చాస్పత్రి విజిటరుగ 2 సం॥ల వరకు నియమింపబడిరి.

ఆర్. సీతారామయ్య నాయుడుగారు తూర్పుగోదావరిజిల్లా రీజియనలు ట్రాన్సపోర్టు అధికారిగ నియమింపబడిరి.

మదరాసు, మే 26:—

తిలకు, వీరవాని అను యిరువురు బాలురు నిన్న సాయంకాలం మైలాపూరు కపాలేశ్వర చెరువులో స్నానం చేయుచు చనిపోయిరి.

సమాకార పరీక్షలు

మద్రాసురాష్ట్ర కో-ఆపరేటివు యూనియనువారి పరీక్షలలో యీ దిగువ నెంబర్లు గలవారు కూడ ఉత్తీర్ణులయినట్లు ప్రకటించబడెను.

నెం:—1498 1522 1548 1551 1589.

ఉద్యోగుల మార్పులు

ఎ. గులాం అహమ్మదుగారు కర్నూలు జిల్లా వ్యవసాయశాఖాధికారి 2 నెలలు సెలవొసంగబడిరి.

ఎ. గోపాలకృష్ణస్వామి నాయుడుగారు నెల్లూరుజిల్లా వ్యవసాయశాఖాధికారి మే 26 నుండి 1 నెల 5 రోజులు సెలవొసంగబడిరి.

రాకపోకలు

టెలిగ్రాఫుల డైరెక్టరు ఏ. జేమ్సుగారు నిన్నరాత్రి బెంగుళూరుకు సివిలు సప్లయి డిప్యూటీ కమిషనరు రాబిబి యస్, జిగ్రజ్ గారు విశాఖపట్టణమునకు వెళ్లిరి.

యం యు. సి. హాకీ

పైపందెములలో నిన్న సాయంత్రం మదరాసు సిగ్నల్ కంపెనీ మదరాసు క్యాడెట్ ట్రేయినింగు స్కూలును 4-1 గోలులతో ఓడించెను.

100 టన్నుల ఎండుగడ్డి

నల్లమలయి కొండలయందు గడ్డి కరువు కాలంలో ఎండగడ్డిగా వుపయోగించుటకు తగినట్లు నిలవచేయుటకు 100 టన్నులకు రూ. 2150 మించకుండా ఖర్చుసర్కీమును ప్రభుత్వంవారు ఆమోదించిరి

మద్రాసు ఆగ్నేయమున అమిత వర్షం

పూనా, మే 26:—

మే 19 తేదీతో అంతమైన వారమున వాతావరణ స్థితినిగూర్చి యీనివేదిక ప్రకటింపబడెను.

మదరాసుకు ఆగ్నేయమున మలబారు, మైసూరులందు యీవారమంతా విశేషముగా వర్షించెను. మదరాసు, దక్కను, ఉత్తర మదరాసు కోస్తాలో మే 16 నుండి 19 తేదీ మధ్య యెక్కువగా వానకురిసెను. మే 17 తే ఉదయమునుసరికి మదరాసులో 8.5 కడలూరులో 22.5 పరూనులవాన. 18 తే మే 19 తే వేలూరులో 8 పరూనులవానయును కురిసెను. (అ. ప్రె)

రేడియోలో సంగీతశిక్షణ కార్యక్రమం

మదరాసు, మే 27:—

జూను 1 వ తేదీనుండి మదరాసురేడియోనుండి తెలుగులో సంగీతశిక్షణ కార్యక్రమం 'గాన లహరి'అను శీర్షికక్రింద ప్రతి మంగళ, బుధ, గురువారములలో సాయంత్రం 5-30 నుండి 5-45 వరకు 41.27 మీటర్లపై ప్రసారం గావింపబడును. శ్రీ వరదరాజయ్యంగారు శిక్షయొసగెదరు.

వ. ఇ. వ్రతాచారినాయకుల శిక్షణ శిబిరం ఆంధ్రశాఖ ప్రారంభోత్సవం శుక్రవారం 28 వ తేదీ సాయంకాలం 7 గం॥లకు మాంబళం దక్షిణభారత హిందీప్రచార సభకుందు శ్రీ బులుసు సాంబమూర్తిగారు జరిపెదరు. నేతి సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించెదరు. పాటలు నృత్యం జరుగును.

ఒరిస్సా ఆంధ్రులు

డామిసైలు సర్టిఫికేట్లు

చెన్నపురి, మే 27:—

బి. సదానంద మూర్తిగారు, యిట్లు వ్రాస్తున్నారు:—

ఒరిస్సా ప్రాంతమున ఆంధ్ర విద్యార్థులకు బోధన ఒరియా భాషలో నే జరుపుటకును, ప్రతి ఆంధ్రవిద్యార్థియు డామిసైల్డు సర్టిఫికేటు కలిగియుండాలనియు ఒరిస్సా ప్రభుత్వంవారు విధించియున్నారు. ఈ విధానం ఆంధ్రులకు నష్టదాయకమనియు, ఆంధ్రవిశ్వవిద్యాలయంవారు తగు చర్య తీసుకొనగోరుచు జయపూరు ఆంధ్రులు ఆంధ్రసీడికేటువారికి వ్రాసిరి. వారు మదరాసు ప్రభుత్వంవారికి వ్రాయగ, ఇతర రాష్ట్రప్రభుత్వంవారు వ్యవహారములందు తాము జోక్యం కలిగించుకోలేమని ప్రభుత్వ విద్యాశాఖవారు జబాబు వ్రాసిరి.

నూలు, వస్త్రం కంట్రోలు

ఢిల్లీ, మే 26:—

ఇండియా ప్రభుత్వంవారు నూలుధరలను వస్త్రముల ధరలను కంట్రోలుచేసే స్కీము అంగీకరించిరని తెలియుచున్నది. మిల్లు పరిశ్రమకులను యితరులు మనఃపూర్వకంగా తోడ్పడెదరని ఆశించుచున్నారు.

భూకంపము

బొంబాయి, మే 26:—

బొంబాయికి 3950 మైళ్ల దూరమున భూకంపము సంభవించినట్లు యీవాళ ఉదయము 5-47 గంటలకు కొలాబా కంపనాయత్రమున రికార్డు చేయబడెను.

స్టాలినుతో రూజ్వెల్టు ప్రతినిధి సంభాషణలు

మాస్కో, మే 26:—

అమెరికా సంయుక్త రాష్ట్రముల అగ్రశ్రేణుల రూజ్వెల్టుగారు పంపిన ప్రతినిధి యగు జోసెఫ్ డేవిస్ గారు రష్యాప్రధాని యగు స్టాలినును కలసికొని మాట్లాడిరి. రష్యా విదేశాంగ మంత్రి యగు మాలటావు గారు కూడ సంభాషణలలో పాల్గొనిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 27:— 1-0 గం

పవరను 1-కి	(టోకు ధర)	53-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	53-0-0
పెట్లా బంగారు	(తులం)	75-0-0
గోల్డు మూసా తులము 1-కి		74-8-0
నీమవెండి తులము 100-కి (రాడి)		118-8-0
వెండి తులం	1-కి	1-4-0

ధాన్యపు ధరలు

మదరాసు, మే 27:—

కందిపప్పు (ఆగ్రా) 195		ప్లాకులేదు
పంజాబు సెనగలు 205	37-4-9	37-8-9
,, సెనగపప్పు 205	39-0-9	39-8-9
హిందుస్తాన్ సెనగలు 205		ప్లాకులేదు
,, సెనగపప్పు 205		,,
పశాణి (205 పౌ)	27-4-9	27-8-9
కందులు (205 పౌ)	30-4-9	30-8-9
ఉద్దులు (225 పౌ)	30-8-9	30-12-9

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0
1168
ఆయుర్వేదభూషణ, పిటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల వ్యాలు మీ మే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ఈస్ట్ అండ్ వెస్ట్

దీర్ఘానుభవము కలిగిన గొప్ప భీమా కంపెనీ

30 సంవత్సరములపైగా అసంఖ్యాకులైన పాలసీదారులు సాటిలేని సదుపాయాలూ, హక్కులూ ఇచ్చుటకూ, సత్వరముగా క్లెయిములు చెల్లించుటకూ పేరుమోగిన ఈ కంపెనీ ఇప్పుడు విస్తరించి అభివృద్ధిచేయ బడుటవలన ప్రజలు మిక్కిలిగా వాంఛించే అధిక క్షేమమున్నూ, రక్షణయున్నూ గ్యారంటీ చేయగల పాలసీలు జారీచేయగల స్థితిలో నున్నది.

అమలులో నున్న జీవిత భీమా
రు. 2,00,00,000
ఎసెట్లమొత్తం
రు. 43,00,000
ప్రీమియముల రాబడి
రు. 10,00,000
జీవిత ఫండు
రు. 35,00,000
చెల్లించిన క్లెయిములు
రు. 20,00,000

ఇప్పుడు
సమర్థతనో కూడిన కొత్త యాజమాన్యము క్రింద పనిచేయుచున్నది. భారతదేశములోని సివిలియనుల జీవితములు చూచు ప్రీమియములు లేకనే యుద్ధ ప్రమాదములు నుండి భీమాచేయబడును. త్వరలోనే ఈస్ట్ అండ్ వెస్ట్ కంపెనీ అన్ని విధముల వాణిజ్య మొదలైన భీమా శాఖలలో పని ప్రారంభించనున్నది.

ఈస్ట్ అండ్ వెస్ట్
ఇన్‌స్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్.
ఈస్ట్ అండ్ వెస్ట్ బిల్డింగ్, అపోలో స్ట్రీట్, బొంబాయి. అంతటా బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
E. W. 2

C 3/43

The I.A.F.

OFFERS YOUNG MEN EXCELLENT OPPORTUNITIES

Vacancies exist for young men between the ages of 18 and 38 to train for technician jobs with the I.A.F. The pay is good right from the start, and the chances of promotion are excellent. Start at Rs. 60/- rising to Rs. 265/- per month.

Vacancies also exist for clerks and aircrafthands. Clerks in the I.A.F. have a similar responsibility to clerks in civil life, but are first of all given free training in Air Force procedure. Starting pay is Rs. 60/- p.m. with excellent prospects of rising to Rs. 160/- p.m.

Aircrafthands form the non-technical group. They drive M.T. vehicles and carry out general duties as handymen. There are excellent opportunities to rise to the rank of Warrant Officer in this group. Pay is from Rs. 40/- p. m. rising to Rs. 140/- p.m.

Technicians, Clerks and Aircrafthands are eligible for extra allowance over and above the pay. In addition, accommodation, uniform, rations and medical attendance are provided free. Pay in the I.A.F. is practically clear pocket-money, as all expenses are paid.

Apply immediately to the nearest of the following Technical Recruiting Offices :—

INDIAN AIR FORCE

BANGALORE :	Cornwallis Barracks, Trinity Road.
BEZWADA :	"Sorab Manor", Bunder Road.
COIMBATORE :	Trichy Road.
MADRAS :	Pudupet Lines, Mount Road P. O.
TRICHINOPOLY :	Madura Road.
TRIVANDRUM :	Bharat Building, Railway Station Road.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.